
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 21, ఏప్రిల్, 2023 16 పేజీలు


## కేసీఆర్ పాలనలో పల్లెల అభివృద్ధి



మంత్రి దయాకర్‌రావు 16లో..

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 36

సహర్

ఉ॥ 04 : 29



# రైతులపై వరికోత యంత్రాల కిరాయి భారం





2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:

దుక్కిచేయడం మొదలు.. పంట విక్రయం వరకు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుతున్న అన్నదాతలకు దిగుబడులు అంతంతమాత్రంగానే వస్తున్నాయి. ఈ ఏడాది యాసంగిలో ఒక వైపు తెగుళ్లు..మరోవైపు వడగళ్ల వానలు తీవ్ర నష్టాన్ని మిగల్చగా వరికోతలతో రైతులకు మోత పడుతోంది. జిల్లా వ్యాప్తంగా వరికోతలు మొదలవగా యంత్రాల కిరాయిలు భారీగా పెరిగాయి. ధాన్యాన్ని కల్లాలకు, మిల్లులకు, ఇళ్లకు తరలించేందుకు రవాణా చార్జీలు సైతం తడిసి మోపెడవుతున్నాయి. డీజిల్, పెట్రోల్ ధరలను సాకుగా చూపుతూ యంత్రాలు, ట్రాక్టర్ల యజమానులు ధరలను అమాంతం పెంచేస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలతో ముప్పు పొంచి ఉన్న ప్రస్తుత వేసవిలో ఎంత ఖర్చుకైనా వెనుకాడకుండా వరికోతలను ముమ్మరం చేసే క్రతువులో నిమగ్నమవుతున్నారు.

# ప్రీతి హత్యకేసు.. సైఫ్‌కి బెయిల్ మంజూరు





వరంగల్ క్రైం, ప్రభాతవార్త:

కాకతీయ వైద్య కళాశాల పీజీ విద్యార్థిని డాక్టర్ ప్రీతి హత్య కేసులో నిందితుడు సీనియర్ విద్యార్థి డాక్టర్ సైఫ్‌కి ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జీ సత్యేంద్ర షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. 60 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ బుధవారం నాటికి 58 రోజులు అవుతున్న సందర్భంగా నిందితుడి తరపు న్యాయవాదులు కోర్టు ఎదుట వాదనలు విన్పించారు. వాదనల అనంతరం కోర్టు సైఫ్‌కి బెయిల్ మంజూరు చేసింది. అయితే చార్జ్ షీట్ దాఖలు చేసేనాటికి లేదా 16 వారాల వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల మధ్య సంబంధిత విచారణ అధికారి ఎదుట హాజరు కావాలని షరతు విధించింది.

వివరాలు 2వ పేజీలో

## వేసవిలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



16లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వేసవిలో ఎండదెబ్బకు గురికాకుండా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తీవ్రమైన ఎండవేడి వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని తెలిపారు.



16లో..

## నిర్మాణ పనులను పరిశీలించిన సింగరేణి జీఎం

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంధాలయం, ఇంటిలిజెన్స్ విభాగం నిర్మాణ పనులను గురువారం సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రంధాలయం కోసం పైలెట్ కాలనీలోని ఆరు క్వార్టర్స్‌ను ఆలాట్ మెంట్ చేసి అనుకూలంగా మార్పులు చేయటం జరుగుతున్నది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్



16లో..

ములుగు జిల్లా ప్రభాతవార్త:

గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని తయ్యబా మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య, గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్‌తో కలిసి పాల్గొన్నారు.

# వరికోతల యంత్రాల కిరాయి భారం

(మొదటి పేజీ తరువాయి..)

**యంత్రాల అద్దెలకు భారీగా ఖర్చు...**

వరికోతల కోసం అన్నదాతలు యంత్రాలపైనే ఆధారపడుతున్నాయి. డీజి ల్; పెట్రోలును కారణంగా చూపుతూ వరికోత యంత్రాల యజమానులు ధరలను పెంచుతున్నారరు. గత వర్షాకాలం వరికోతలు చేసే టూ వీలర్ హార్వెస్టర్ యంత్రానికి గంటకు రూ.1800 ఉండగా ఇప్పుడు రూ.2వేలకు పెంచారు. టూవీలర్ యంత్రం 50నిమిషాల నుంచి ఒక గంటలో ఎకరం వరికోస్తుందని అంచనా. ఫోర్ వీలర్ యంత్రానికి గతంలో గంటకు రూ.2500చొప్పున తీసుకోగా ఇప్పుడు ఆ ధరను రూ.2700కు పెంచారు. తడినేలలు, నీటితో ఉన్న కమతాల్లో వరిని కోసేందుకు ట్రాక్ యం త్రా(చైన్)నికి గత వర్షాకాలంలో ఒక గంటకు రూ.3వేలు ఉండగా ఇప్పుడు రూ.3200 చేశారు. దిగుబాటు నేలల్లో యంత్రాలు కూరుకుపోతే వేగంగా ముందుకు కదలక వరికోతకు సమయం ఎక్కువ పడుతుందని రైతులు చెబుతున్నారు. వరికోత యంత్రాల అద్దె, ధాన్యాన్ని ట్రాక్టర్లతో తరలించే ందుకు రవాణా చార్జీలు తడిసిమోపెడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. పశుగ్రాసం సేకరణలో భాగంగా ఎండుగడ్డిని కట్ట కట్టేందుకు బేలర్ యాంత్రాలు, గడ్డి రవాణాకు ట్రాక్టర్ చార్జీలను యజమానులు పెంచుతు న్నారని అంటున్నారు. ట్రాక్ యంత్రాలతో వరిని కోయడం వల్ల పశుగ్రాసం పనికిరాకుండా పోయే అవకాశం ఉందని చెబుతున్నారు.

**16క్వింటాళ్లయినా వచ్చే పరిస్థితి లేదు...**

నేను ఈ యాసంగి సీజన్‌లో మూడెకరాల్లో వరిపంట సాగుచేశానని కనగల్ మండలానికి చెందిన యువ రైతు సునీల్ అన్నారు. పైరకు తెగుళ్లు సోకడంతోపాటు ఇటీవల కురిసిన వడగళ్ల వర్షానికి పూర్తిగా దెబ్బతింది. గింజ పాలుపోసుకోక తాలుగా మారింది. తాలువల్ల పొలమంతా తెల్లగా కనిపి స్తోంది. గత వానాకాలంలో ఎకరానికి 32 క్వింటాళ్ల దిగుబడి సాధించా. ఇప్పుడు కనీసం 16 క్వింటాళ్లయినా చేతికందే పరిస్థితి కనిపించడం లేదు. వరికోతలకు యంత్రాల ధరలను పెంచితే నాకు మిగిలేది అంతంతమాత్రమే.

**పురుగుమందులకు అధిక ఖర్చు..**

నాకున్న రెండెకరాల్లో వరిపంట వేశానని గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మొగిపురుగు, ఆకుమచ్చ తెగులు సోకిందని తిప్పర్తి మండలానికి చెందిన రైతు సత్యనారయణ అన్నారు. నాలుగుసార్లు పురుగు మందులను పిచికారి చేశా. తెగులు అదుపులోకి రాలేదు. వడగళ్ల వర్షానికి పంట దెబ్బ తింది. తెగుళ్లు, వడగళ్ల ప్రభావం ఇప్పుడు తీవ్రంగా కనిపిస్తోంది. పంట యాజమాన్యంలో ఇప్పటికే భారీగా ఖర్చు చేశా. ఇప్పుడు వరికోత యంత్రాల యజమానులు ధరలను పెంచితేమరింత నష్టపోతా. ప్రభుత్వం ఉపాధి హామీపథకాన్ని వ్యవసాయానికి వర్తింపచేయాలన్నారు.

## డ్రైన్ నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 20:**

రాబోయే వర్షాకాలం దృష్ట్యా మురుగుకాలువ నిర్మాణ పనాలలో వేగం పెంచాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. బల్దియా పరిధి మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్లో కొనసాగుతున్న పెద్ద మోరీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురొగతిని ఇంజనీరింగ్ అదికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ ప్రాంత వాసుల చిరకాలంగా ఉన్న మురుగుకాలువ సమస్య పరిష్కారం కోసం మునిసిపల్ సాధారణ నిధులు 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మురుగు కాలువ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినదని, కొనసాగుతున్న నిర్మాణ పనులను మరో నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ. రాజయ్య, డి.ఈ. రవికుమార్, ఎ.ఈ. శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ కంరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనుల గూర్చి పల్లా తో చర్చింనిన అద్దంకి

**వేలేరు, ప్రభాతవార్త ఎఫ్రిల్ 20:**

అతి పురాతన శైవ క్షేత్రాల్లో ఒకటి మల్లికుదుర్ల గ్రామంలోని శ్రీ గట్టు మల్లన్న ఆలయం ఒకటి. గట్టు మల్లన్న ఆలయంలో భక్తుల సౌకర్యార్థమై జరుగునున్న వివిధ అభివృద్ధి పనులు గూర్చి రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పనులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆలయ ఎండోమెంట్ ఆఫీసర్ అద్దంకి నాగేశ్వరరావును ప్రత్యేకంగా పిలిపించుకుని గురువారం హనుమకొండలో చర్చించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ సమ్మిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరసిగరావు, రేనో వేషన్ కమిటీ చైర్మన్ పేరబోయిన రవి, గంటె బాల కుమార్, ఆలయ అర్చకులు వినయ్ శర్మ, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

### ఈజీఎస్ పనివేళల్లో మార్పులు

### మౌళిక సదుపాయాల తొలగింపు

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్

**ములుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. ములుగు మండలంలోని దేవగిరి పట్నం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను గురువారం ఆయన సందర్శించారు. ఈజీఎస్ పథకాన్ని క్రమక్రమంగా తొలగించే విధంగా పనివేళల్లో మార్పులు మరియు కూలీలకు అందజేసే మెడికల్ కిట్లు, గడ్డపారలు, టెంటు తీసివేసి పనిచేసేంత వరకు డబ్బులు చెల్లిస్తాం అన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. హాజరు పట్టికలో ముఖచిత్రం నమోదు చేయాలని టైం ప్రకారం హాజరు పుస్తకంలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఇంకా అనేక రకాల షరతులు విధించడం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగమే ఆయన అన్నారు. గతంలో మాదిరిగానే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, లేని ఎడల ఉపాధి కూలీలతో ధర్నా రాస్తారోకో చేయడానికి వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్లు స్థానిక నాయకులతో కలిసి పింపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వాంకుడోతు రాందాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు జోసెఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లికుదుర్లకు దక్కని గట్టు మల్లన్న ఆలయ చైర్మన్

### రాజకీయ హస్తంతోనే పక్క గ్రామానికి చైర్మన్ పదవి

### అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కమిటీ, గ్రామ ప్రజలు

**వేలేరు, ప్రభాతవార్త ఎఫ్రిల్ 20:**

హనుమకొండ జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ గట్టు మల్లన్న ఆలయ చైర్మన్ పదవి ఈసారి కూడా మళ్లీకుదుర్లకు దక్కకుండా చేయి జారిపోయింది. మల్లి కుదుర్ల గ్రామంలో ఆలయం ఉన్నప్పటికీ స్వగ్రామ వాసికి దక్కకుండా పక్కనే ఉన్న షోడషపల్లి గ్రామ వాసికి చైర్మన్ పదవి బాధ్యతలు దక్కటం వెనుక రాజకీయ హస్తం ఉందని అటు కమిటీ సభ్యులు, స్థానిక ప్రజల్లో బాహాటంగానే చర్చ జరుగుతోంది. గతంలో పదవిలో ఉన్న వారికే ఈ సంవత్సరం కూడా పదవి బాధ్యతలు అప్పగించడం పట్ల ఆశావాహులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంలో రాజకీయ కోణం స్పష్టంగా కనబడుతూ ఉండడంతో బిఆరెస్ నియమించిన రాజకీయ దేవుదికి కృతజ్ఞతాభివందనములు తెలుపుతున్నానని పత్రిక ముఖంగా వెల్లడించడం అసంతృప్తి జ్వాలాలకు ఆజ్యం పోసినట్టు అయ్యింది. హంగులు ఆర్భాటాలతో, భక్తులు, ప్రజలు, రాజకీయ నాయకుల నడుమ అట్టహాసంగా జరగాల్సి న ఆలయ చైర్మన్ పదవి బాధ్యతల ప్రమాణ స్వీకారం బుధవారం గుట్టుగా జరగడం పట్ల మండల ప్రజలు ఇది కలయా నిజమా అని తేల్చుకో లేకపోతున్నారు.

## బట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయండి

### ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్

**కమలాపూర్, ప్రభాతవార్త ఎఫ్రిల్ 20:**

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఉద్దేశంతో ఎండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేస్తున్న బట్టి విక్రమార్క పాదయాత్రను కమలాపూర్ మండల ప్రజలు అభిమానులు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 22,23,24 న మండలంలోకి ప్రవేశిసున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున బట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కో ఆర్డినేటర్ తౌటం రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, హుజురాబాద్ మండల అధ్యక్షులు కిరణ్ కంభంపాటి ప్రసాద్, హనుమాన్ ప్రసాద్, వాసాల శ్రీనివాస్, పోతిరెడ్డి ఓదెలు, బాల పూరి కనకరత్నం, వీరేశం తిరుపతి, రామంచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ పాలనలో పల్లెల అభివృద్ధి



**దేవరుప్పుల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

మండలంలో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో సీతారాంపురం, కడవెండి, చిప్పరాళ్లబండతండా, పొట్టిగుట్ట తండా, ధర్మగడ్డతండా గ్రామాల ధర్మపురం ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, కేసీఆర్ పాలనలో పల్లెలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందని, తెలంగాణ పాలనను బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని, మోటార్లకు మీటర్లు పెట్టాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందని, తెలంగాణకు నయాపైసా ఇవ్వని బీజేపీవారు కూడా తెలంగాణ గురించి మాట్లాడుతున్నారన్నారు. మాయమాటల బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజలు తరిమికొట్టాలన్నారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, శ్రీకాంత్‌చారి మాతృమూర్తి శంకరమ్మ, జడ్పీటీసీ పల్లాభార్గవి సుందర్‌రాంరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేష్‌రెడ్డి, గాంధీనాయక్, అనంతోజు కృష్ణమూరినత, విక్రంరెడ్డి, వంగ అర్జున్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రీతి హత్యకేసు.. సైఫ్‌కి బెయిల్ మంజూరు

(మొదటి పేజీ తరువాయి..)

వ్యక్తిగతంగా రూ.10వేల బాండ్, ఇద్దరు జమానత్‌దారుల పూచికత్తుపై బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో సాక్షులపై కానీ, మృతురాలి కుటుంబ సభ్యులపై కానీ ఎలాంటి బెదిరింపులకు పాల్పడకూడదని, నిభందనలను ఉల్లంఘించిన పక్షంలో ప్రాసిక్యూషన్ వారికి బెయిల్ రద్దు కోరే అవకాశం ఇస్తూ కోర్టు ఆదేశించింది.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎఫ్రిల్ 20:**

మండల పరిధిలోని వరికొనుగోలు కేంద్రాలు వంగర గ్రామంలో సిరి సమాఖ్య సంఘం, చంటయ్య పల్లిలో సాయిరాం సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను డిబిఎం ప్రకాశ్, ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవిలు ముఖ్య అతిదులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారుమాట్లాడుతూ ఎ గ్రేడ్ వరి ధాన్యాన్ని క్వింటాకు 2060, కాటన్ గ్రేడ్ వరి ధాన్యానికి 2040 మద్దతు ధరతో కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులు వరి కేంద్రాలకు తీసుకు వచ్చే ధాన్యంలో 15శాతం ఉండేటట్లు ఆరబెట్టి తీసుకు రావాలని ధాన్యంలో తాలు రాళ్లు మట్టిపెల్లలు చెత్త లేకుండా తీసుకు రావాలని సూచించారు. రైతుల వరి ధాన్యాన్ని ఇంటి దగ్గర పూర్తిగి ఆరబెట్టినంక కేంద్రానికి తీసుకు రావాలని ప్రతి రైతు ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పట్టా పాస్‌బుక్ జిరాక్స్ తీసుకుని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగర సర్పంచ్ ఆలూరు రజిత, చంటయ్యపల్లి సర్పంచ్ గుంటి ఓదెలు, కొత్తకొండ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, కొత్తకొండ ఎంపిటిసి రాజమణి శ్రీనివాస్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహెందర్, ఎబిఎం దేవానంద్, వంగర ఉప సర్పంచ్ ఎం రాజు, పంచాయితి కార్యదర్శి మధు, ఎఈవో సమలత, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ మేడిశెట్టి కుమారస్వామి, వివిధ గ్రామాల మహిళా సంఘాల నాయకురాల్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సిసి కెమెరా ఆధారాలతో ట్రాక్టర్ దొంగలు అరెస్ట్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 20:**

సిసి కెమెరా ఆధారంతో ట్రాక్టర్ దొంగను అరెస్టు చేసినట్లు కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్ గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. కోతుల నడుమ గ్రామానికి చెందిన కోడి ముంజుల మహేష్ గద 20రోజుల క్రితం మండలంలోని తిరుపతి బాలాజీ గ్రానైట్ కంపెనీలో పని ముగించుకుని వెళ్లున్న క్రమంలో అక్కడే పార్క్ చేసిన ట్రాక్టర్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. వారి పిర్యాదును స్టేషన్ ఎస్సై జె.పరమేశ్వర్ కేసు నమోదు చేసుకుని సిసి ఫుటేజ్, సెల్ ఫోన్ నెట్ వర్క్ ఆధారంగా నిందితులు కరీంనగర్ జిల్లా బావుపేట గ్రామానికి చెందిన శంకర్ సింగ్ రాథోడ్, దొంగతనానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని అరెస్టే చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. రెండవ నిందితుడు రాకేశ్ పరారీలో ఉన్నాడని త్వరలో పట్టుకుంటామని



ఈ సంధర్భంగా ఎసిపి తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై జె.పరమేశ్, ఇతర సిబ్బందిని ఎసిపి అభినందించారు. ఈ సమావేశంలో భీమదేవరపల్లి ఎస్సై మహెందర్, కానిస్టేబుల్ వెంకన్న, సమ్మయ్య తదితరుల ఉన్నారు.

## గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలివ్వాలని నిరహార దీక్ష



**నర్సంపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

నర్సంపేటలో దళిత,బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్‌పి వారి ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట గెస్ట్ హౌస్ ముందు ప్రభుత్వ భూములు, చెర్వుసికాలు, కాల్వలు సర్వే చేసి ప్రభుత్వ భూములలో గుడిశలు వేసుకున్న వారికి పట్టాలివ్వాలని నిరహార దీక్ష చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాపర్తి జగన్నాధం, వరంగంటి రమేష్, డిఎస్. బాబ, గండికోట సమ్మక్క, అల్లం రాజక్క, గణిపాక అశోక్, భాదవత్, శక్ర నాగిషట్టి, భిక్షపతి, దేవిసింగ్ పాల్గొన్నారు.

## పాపయ్యపేటలో చలివేంద్రం ఏర్పాటు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రోజు రోజుకు వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలింద్రాన్ని ఎంపిడివో భారతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ రహదారుల వెంట ఇలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో మంచిదన్నారు. నీటిని వృదా చేయకుండా ఇలా ప్రాణకోటికి అందించాలన్నారు. అంతేగాక నీటిని పొదుపుగా వాడుకోవడం భవిష్యత్ తరాలకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పరి లక్ష్మి, ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, పంచాయతి కార్యదర్శి శ్యామ్, సిబ్బంది, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌అండ్‌బి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**నెక్కొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద కోర్పోలు ఆర్ అండ్‌బి రోడ్డు నుండి వెంకట ్నాయక్ తండా వరకు బీసీ రోడ్డు పనులను సర్పంచ్ మహబూబ్ పాషా గురువారం ప్రారంభించారు. వెంకట్‌నాయక్‌తండా సర్పంచ్ దారవత్ కల్పనా–రమేష్, ఎంపిటిసి సుకన్య- చెన్నారెడ్డి, ఉపసర్పంచ్‌లు ఇంద్రసేనారెడ్డి, రవి, మాజీ సర్పంచ్ పద్మ కుమారస్వామి, వార్డు సభ్యులు కుమారస్వామి, అనిత, సజ్జన్, అంబాల శ్రీనివాస్, సొసైటి డైరెక్టర్ రాంచందర్, మాలు లింగు దయ్యాల, బిక్షపతి పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం



**దేవరుప్పుల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన సంఘటన బుధవారం అర్ధరాత్రి మండలంలోని చింతబావితండా గ్రామంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కున్సోత్ యాద- విజయల నివస గుడిసె విద్యుదాఘాతంతో దగ్ధం కావడంతో ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయింది. సుమారు 5లక్షల ఆస్తినష్టం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కట్టుబట్టలతో కుటుంబ సభ్యులు నిలువ నీడలేక కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. ఘటన స్థలాన్ని స్థానిక ఎస్ఐ రమేష్‌నాయక్ సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పార్టీ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తా

### -గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



గోవిందరావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిపై అలుపెరగకుండా అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నూతన మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నూతన మండల మహిళా అధ్యక్షురాలిగా నియామక పత్రాన్ని ఎమ్మెల్యే సీతక్క నుండి నాగమణి అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది అని, దానికి నిదర్శనం మద్దాలి నాగమణికి మండల మహిళ అధ్యక్షురాలి పదవి లభించడమే ఉదాహరణ అని చెబుతూ, ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేస్తే ఉన్నత పదవులు తప్పక లభిస్తాయని తెలియజేశారు. అనంతరం నాగమణి అభినందించి, కొన్ని సూచనలు తెలియజేశారు. అనంతరం మద్దాలి నాగమణి మాట్లాడుతూ.. ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకరతగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తానని, కార్యకర్తలందరికీ అందుబాటులో ఉండి, కార్యకర్తల సహాయ, సహాకారలతో నా శక్తి మేరకు పని చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా నన్ను మండల పార్టీ మహిళా అధ్యక్షురాలిగా నియమించిన ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే దనసరి సీతక్కకి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మికి, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్‌కి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్‌కి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దసపుత్ సీతారాంనాయక్‌కి, మండల నాయకులు పాలడుగు వెంకటకృష్ణకి, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# నేరాలు-దారుణాలు

## బాదిత కుటుంబానికి కృష్ణచైతన్య సహకారం



**చెన్నారావుపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామశివారు చంద్రుతండాలో బాదిత కుటుంబానికి టిఆర్ఎస్ మండల యువనాయకుడు దాత కంది కృష్ణచైతన్య తనవంతు సహాయం అందించారు. తండాకు చెందిన లుంచావత్ రమేష్ ఇటీవలే అనాగోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కృష్ణచైతన్య తండాకు చేరుకొని రమేష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనవంతు సహాయంగా రూ.3వేల రూపాయలను అందించారు. ఇలాంటి నిరుపేద కుటుంబాలకు తనవంతు సహాయం ఎల్లప్పుడు ఉంటుందని కృష్ణచైతన్య పేర్కొన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అండగా నిలిచిన కృష్ణచైతన్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇలసరపు సురేష్, గుగులోతు కిరణ్, దారావత్ రమేష్, జాటోతు రాజు, భరత్, నరేష్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంట నష్టం చెక్కుల పంపిణి

**నల్లబెల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

గత సంవత్సరం జనవరి నెలలో అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు నేడు నష్టపరిహారం చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఆర్ పరమేశ్వర్ పేర్కొన్నారు. ముందుగా ఉదయం 9.30 గంటలకు ముచ్చింపుల గ్రామంలోని రైతువేదిక భవనంలో 10.30 నిమిషాలకు, కన్నారావుపేట రైతు వేదికలో 11.30 నిమిషాలకు, నారక్కపేట రైతు వేదికలో పరిహారం చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా బాదిత రైతులకు అందజేడం జరుగుతుందని అన్నారు.

## తహసీల్దార్ ముందు మహిళా బైండోవర్




**నల్లబెల్లి, ఏప్రిల్ 20 , ప్రభాతవార్త**

అక్రమంగా గుడుంబా తయారు చేయడంతో పాటు విక్రయిస్తున్న మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన మహిళలను నల్లబెల్లి తహసీల్దార్ దూలం మంజుల ముందు గురువారం ఎక్సైజ్ శాఖ అధికారులు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ మూడుచెక్కపల్లికి చెందిన గుగులోతు శ్రీదేవి, గత కొంత కాలంగా గుడుంబా తయారు చేయడంతో పాటు విక్రయిస్తుండటంతో ఆమెపై కేసు నమోదు చేయడంతో పాటు భవిష్యత్తులో సైతం గుడుంబా తయారితో పాటు విక్రయించకూడదని హెచ్చరించడంతో పాటు తహసీల్దార్ మందు బైండోవర్ చేసినట్లు వారు తెలిపారు.

# కాటారం వార్త

## ఈనెల 21లోపు అభ్యంతరాలు తెలపాలి

భూపాలపల్లి, ఏప్రిల్20, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో అభ్యంతరాలు ఉన్నచో ఈనెల 21 సాయంత్రం 5 గంటలలోపు తెలియపరచాలని కమీషనర్ అనిల్‌కుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు విషయంలో ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో లిఖిత పూర్వకంగా మున్సిపల్ కార్యాలయంలో ఆధారాలతో సహా పిర్యాదు చేయాలని సూచించారు.

## అవినీతి మయంగా మారిన భూపాలపల్లి మున్సిపాలిటి

### టెండర్‌లు లేకుండా పనులు...

### మున్సిపాలిటిలో ఆ ఇద్దరిదే హవా..?

భూపాలపల్లి, ఏప్రిల్20, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి అవినీతి మయంగా మారిందని, చైర్మన్, వైస్ చైర్మన్‌లు కౌన్సిలర్‌ల ప్రమేయం లేకుండా టెండర్‌లు అప్పగించటం జరుగుతుందని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటి అవినీతిమయంగా మారిందని అనటానికి 20 మంది బిఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు చైర్మన్, వైస్ చైర్మన్‌ల మీద అవిశ్వాసం పెట్టడం నిదర్శనమని అన్నారు. మున్సిపాలిటిలో ఎటువంటి అభివృద్ధి పనులు జరిగినా చైర్మన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబులకు దక్కేలా చూస్తున్నారని, ప్రోటోకాల్ పాటించటం లేదని, కౌన్సిలర్‌ల తీర్మాణం లేకుండానే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించటం జరిగిందని ఆరోపించారు. మున్సిపాలిటిలో జరుగుతున్న అవినీతి విషయంలో రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు అంబాల శ్రీనివాస్, విడిదినేని అశోక్, పిప్పాల రాజేందర్, రవి, శ్రీనివాస్, రంజిత్, రజనీకాంత్, విజయ్, పృథ్వీ, వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మహదేవపూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని రాపెల్లికోట గ్రామానికి చెందిన కల్ల మల్లయ్యకు సిఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.27వేల చెక్కును ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గురువారం అందజేశారు. ఈకార్యక్రమంలో రాపెల్లికోట గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్ల గట్టయ్య, ఉపాధ్యక్షుడు బొగ్గుల చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొగ్గుల తిరుపతి, కాటవేని రాజయ్య, బట్టి శ్రీను, గుండాల నీలయ్య, జాగరి రాజయ్య, అనుముల రవి, గంట రాజయ్య, కాంగ్రెస్ యూత్ నాయకులు బట్టి చిన్న కత్తరశాల, పర్శవేని రవి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ కోసం అందరూ కృషి చేయాలి

### -మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

చిట్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



బిఆర్‌ఎస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారం చేపట్టి సుపరిపాలనను అందిస్తుందని, పార్టీ హ్యాట్రిక్ సాధించడానికి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆపార్టీ మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని జూకల్ గ్రామ శివారు ఫంక్షన్ హాల్‌లో మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశంను జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిలు హాజరై మాట్లాడారు. నిధులు, నీళ్లు, నియామకాల కోసం సాగిన తెలంగాణ పోరాటం అనేక ఉద్యమాలతో రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం గత తొమ్మిది ఏండ్లుగా సిఎం కేసిఆర్ అహర్నిశలు కృషి చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ప్రతి గడపగడపకు సిఎం కేసిఆర్ సంక్షేమ పథకాలను చేరవేసి చరిత్ర సృష్టించారని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు తెలంగాణలో నూకలు చెల్లాయని ఎద్దేవా చేశారు. అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ ప్రభుత్వ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. దేశ రాజకీయాలను సిఎం కేసిఆర్ ఏక చక్రాధిపతిగా నిలువరించగలరని జోస్యం చెప్పారు. రానున్న కాలంలో దేశంలో బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య భూమి కను పోషించనుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీకి ఎదురులేదని, హ్యాట్రిక్ కోసం ప్రతి నాయకులు, కార్యకర్తలు నడుంబిగించి అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, జిల్లా, మండల నాయకులు, సర్పంచ్, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కొప్పుల జన్మదిన వేడుకలు

కాటారం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాటారం మండలకేంద్రంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకొని పండ్ల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మీ చౌదరి, మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గాలి సదువలి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండగొర్ల వెంకటస్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, సీనియర్ యూత్ నాయకులు నరివెద్ది శ్రీనివాస్, యూత్ నాయకులు దుర్గం రాజేష్, బొద్దు రాజబాపు, రాజమహమ్మద్, బిఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### -పోలారం సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి

మహాముత్తారం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పోలారం సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని పోలారం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని సర్పంచ్ కోడారి సరిత-తిరుపతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఎందరో చూపులేని వారికి చూపు వచ్చేలా ఆపరేషన్ చేపించి వారికి చూపు వచ్చేలా చూపును ప్రసాదించడం జరుగుతుందని అన్నారు. కావున ఇట్టి కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ శారధ, డాక్టర్ బండి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల బాపు, పంచాయతీ కార్యదర్శి బి.సంపత్, వార్డు సభ్యులు మంద ముత్తమ్మ, గాదె సారయ్య, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్స్‌ను సివిలియన్స్‌కు కేటాయించేందుకు కుట్ర

### గనుల వద్ద నిరసన చేపట్టిన బీఎంఎస్ నాయకులు

భూపాలపల్లి, ఏప్రిల్20, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో నూతనంగా నిర్మించిన రామప్ప క్వార్టర్స్‌ను ఇతరులకు కేటాయించుటకు కుట్ర జరుగుతుందని బీఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆరోపించారు. బీఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిరసన వ్యక్తం చేస్తూ నల్లబ్యాడ్జీలను కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను రాజకీయ , ప్రభుత్వ ఒత్తిడి మేరకు 5 నుండి 10వ బ్లాకు వరకు సింగరేణేతరులకు కేటాయించుటకు రంగం సిద్ధం చేస్తుందన్నారు. కార్మికులు క్వార్టర్స్ లేక అద్దె ఇండ్లలో ఉంటున్నారనే కారణంతో నూతనంగా 994 క్వార్టర్స్‌ను నిర్మించటం జరిగిందని అన్నారు. రామప్ప కాలనీలో బ్యారక్స్‌లలో నివసిస్తున్న వారికి 2 శాతం హెచ్‌ఆర్ఎ చెల్లిస్తున్నందున మొదట ప్రాధాన్యత కల్పించాలని, భూపాలపల్లి ఏరియాలో క్వార్టర్స్ కొరత ఉన్నందున కార్మికులు అద్దె ఇండ్లలో ఉంటున్నందున గతంలో కేటాయించిన క్వార్టర్స్‌ను సైతం రద్దు చేసి సింగరేణిలో పనిచేస్తున్న వారికి మాత్రమే కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను రెండు కార్మిక సంఘాల వైఫల్యం వలన సింగరేణేతరులకు కేటాయించటం జరిగిందని వెల్లడించారు. కార్మికులకు జరుగుతున్న మోసాలను బీఎంఎస్ అడ్డుకుంటుందని అప్పాని శ్రీనివాస్ ప్రకటించారు. అల్లం శ్రీనివాస్, కే భాస్కర్, అన్నం శ్రీనివాస్, విసుజేందర్, సాంబయ్యగౌడ్, రఘుపతిరెడ్డి, పాండ్రాల మల్లేష్, జనార్దన్, బత్తుల స్వామి, రేణుకుంట్ల మల్లేష్, కదారి శంకర్, ఎండి యూసుఫ్, సదానందం, దామోదర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

**- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం**

**- జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో భాగంగా చేపట్టే పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం, గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించి అనేక నిధులు, పథకాలు ప్రవేశపెడుతుందని గ్రామస్థాయిలో ఉన్న ప్రతి ఉద్యోగి, పౌరులకు ఆ యొక్క సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు పనిచేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో భాగంగా చేపట్టే పనులతో కూలీల సంఖ్య పెంచి లేబర్ టర్నోవర్ నమోదు చేయాలని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యాక్రమంలో చేపట్టే వాటర్ మేనేజ్మెంట్ సిస్టంపై అవగాహన కల్పించి ఇంకుడు గుంతలు, సెప్టిక్ ట్యాంక్ నిర్వహణపై ప్రజలకు తెలియపరచాలన్నారు. గ్రామస్థాయిలో వైకుంఠదామాలు అందులో విద్యుత్ కనెక్షన్ వాటర్ సౌకర్యం కల్పించి వైకుంఠదామం చుట్టు బయాఫినిషింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం సూచించిన అభివృద్ధి పనులు వెంట వెంటనే నిర్వహిస్తూ గ్రామ స్థాయి యాక్షన్ ప్రణాళిక సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డీర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.శ్రీనివాస్కుమార్, జడ్పి సీఈవో సురభి, వెంకటేశ్వరరావు, డీపీవో జగదీష్, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎపివోలు సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.




## ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్

రాయపర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త




ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ పండుగ అని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్ఐ బండారి రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అలంగిర్ మసీద్లో రాయపర్తి ముస్లిం వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో 60 మంది నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవారాధన, ఆధ్యాత్మిక చింతన రంజాన్ మాసానాకి ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. ఉపవాస దీక్షలు ప్రార్ధనలు సోదరా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు పేద వారికి సాయం చేసే గుణాన్ని లవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్, ముస్లిం వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు అంజద్ఖాన్, సెక్రటరీ ఉమర్, సభ్యులు ఎండి. నయీం, అక్బర్, అలాషేరిఫ్, ఫెరోజ్ఖాన్, ఫాయజ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా సేవలందించాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారులు, సిబ్బంది పారదర్శకంగా పని చేయాలని సీఎండి అన్నమనేని గోపాల్రావు అన్నారు. గురువారం విద్యుత్ భవన్లో డైరెక్టర్లు పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్రెడ్డి, వి.తిరుపతిరెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఎస్ఈలతో, డీఈలతో, ఎస్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దత్తత గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యల పురుగోతి సెక్షన్ల పరంగా సమీక్షించారు. లూజ్ లైన్లు, వంగిన పోళ్లు, ఓవర్లోడ్ ట్రాన్స్ఫార్మర్లు, రోడ్డు క్రాసింగ్లు, ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంపు తదితర పనులను పూర్తి చేయాలన్నారు. గృహ వాణిజ్య సర్వీసులు మంజూరు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఇంచార్జి డైరెక్టర్లు, ఎస్ఇలు, డీలులు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.



## జియాలజీ విభాగంలో శ్రీనివాసరావుకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :



కేయూ జియాలజీ విభాగ పరిశోధకుడు శ్రీనివాసరావు నర్రాకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ శ్రీనివాసరావు నర్రా మలీ ఫెసెటెడ్ మాణిఫెస్టేషన్స్ ఆఫ్ కడప ఇంట్రూసివ్ ప్రొవిన్స్ - ఏ కంపారిటీవ్ అండ్ కాంప్రహెన్సివ్ స్టడీ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.డేవిడ్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. డాక్టర్ శ్రీనివాసరావు నర్రా ప్రస్తుతం ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రాజమహేంద్రవరం ప్రభుత్వ అటానమస్ కళాశాలలో సీనియర్ జియాలజీ అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. డాక్టర్ నర్రా శ్రీనివాసరావును పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## మంత్రి ఎర్రబెల్లి కలిసిన వడ్డెర కులస్తులు

రాయపర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



రాయపర్తి మండలం తీర్మాలాయపల్లి గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులు గురువారం పాలకుర్తి క్యాంపు కార్యాయలంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావును మర్యాదపూర్వకంగా కలిసి తమకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిదులు కావాలని అడుగగా తక్షణమే స్పందించి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్ గజావెల్లి అనంతప్రసాద్, పిఎసిఎస్ డైరెక్టర్ యాదగిరి వడ్డెర కులస్తులు గుర్రం అశోక్, గుర్రం రమేషన, గుర్రం కుమార్, గుర్రం చంద్రయ్య, గుర్రం నాగయ్య, గుర్రం ఎల్లయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా పశ్చిమ నియోజకవర్గం

**- ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి, ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



గత 30 సంవత్సరాల నుండి పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు ఏంటో నియోజకవర్గ ప్రజలకు తెలుసు అన్నారు. కేసిఆర్ 2009లో ఆశీర్వదించి పంపిస్తే పశ్చిమ నియోజకవర్గం గెలిపించారని తమ్ముడుగా మీకు అన్ని విదాలు సహకారం అందిస్తానని అన్నారు. గతంలో కూడా తెలంగాణ రాష్ట్రం రాక ముందుకు ఎమ్మెల్యే ఉన్నానని అన్నారు. గతంలో పెళ్లిళ్లకు, ఆరోగ్యం బాగులేక అప్పులు తెచ్చుకునే పరిస్థితి కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసిఆర్ ముఖ్యమంత్రి అయినాక కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లాంటి పథకాలలో తీసుకుఆవడం జరిగింది. అదేవిధంగా కేసిఆర్ నాయకత్వంలో పశ్చిమ నియోజకవర్గంలో రోడ్లు డ్రైనేజిలు పలు రకాల అభివృద్ధి పనులు చేసుకున్నామని అన్నారు. నన్ను గెలిపించినందుకు నా వంతు సహకారం పశ్చిమ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాని సూచించారు. అంతేకాకుండా బిజెపి కాంగ్రెస్ నాయకులు, మభ్యపెట్టి వారి పార్టీలోకి లాగేందుకు చూస్తారని, అలాంటి వారిని ప్రశించి వారు పాలించే రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రశ్నించండి అన్నారు. గతంలో వర్షాకాల సమయంలో పెద్ద ఎత్తున వరదలు రావడంతో మీ వెంట ఉండి అన్ని విధాలా సేవా కార్యక్రమాలు చేపట్టనని ఆ సమయంలో ఏ పార్టీ అయినా ముందుకు వచ్చిందా అని అన్నారు. పల్లా రాజేశ్వర్రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం సంక్షేమ కార్యక్రమాలు ఏ విధంగా అందుకున్నాయో తెలుసుకోవడానికి కేసిఆర్ పంపిస్తే ఈ రోజు ఇక్కడకు వచ్చానని అన్నారు. దాస్యం వినయ్భాస్కర్ 15 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా ఉంటూ ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని కొనియాడారు. పేపర్ లీకులు చేసి నిరుద్యోగ యువతను తప్పుదారి పట్టిస్తున్నారని బిజెపిపై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంఘంరెడ్డి సుందర్రాజ్యాదవ్, మాజీ మేయర్ గుండా ప్రకాష్, కార్పొరేటర్లు, చెన్నం మదు, బొంగు అశోక్యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాటిచెట్టి విద్యాసాగర్, తాళ్లపెల్లి జనార్ధన్గౌడ్, మాజీ కార్పొరేటర్ వీరగంటి రవీందర్, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు దర్శన్సింగ్, బిఆర్ఎస్ నాయకులు నలబోలు సతీష్, డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు బంధన్పల్లి, ఏకేతండా సూర్యతండా గ్రామాల పరిధిలో ఈ నెల 24న జరిగే పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పట్టను సభాస్థలాన్ని ఆయా గ్రామాల ముఖ్య నాయకులతో కలిసి గురువారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా డైరెక్టర్ మందటి సుదర్శన్రెడ్డి, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, కొత్తూరు సర్పంచ్ కందికట్ల స్వామి, ఆర్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. ఉస్మాన్, ఇంచార్జిలు సంకినేని ఎల్లస్వామి, కిరణ్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలోతు వసుంధర, పిఏసిఎస్ డైరెక్టర్ హాలావత్ సోమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం మంజూరిలో రాష్ట్రంలోనే నర్సంపేట ప్రథమ స్థానం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లింపులో రాష్ట్రంలోనే నర్సంపేట నియోజక వర్గం ప్రథమ స్థానంలో నిలిచిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. 2022 జనవరిలో అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. దీనిపై నర్సంపేట ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయినందున ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదుకునేందుకు చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోనే నర్సంపేటకు తొలి ప్రాధాన్యతగా పరిహారం డబ్బులు మంజూరి చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మండలంలోని జల్లి అమీనాబాద్ క్లస్టర్ పరిధిలో



బాధిత రైతులకు పరిహారం చెక్కులను ఎమ్మెల్యే గురువారం పంపిణి చేశారు. జల్లి క్లస్టర్ పరిధిలో 258 ఎకరాలకు గాను 343మంది రైతులకు రూపాయలు 14లక్షలు, అమీనాబాద్ క్లస్టర్ పరిధిలో 247 ఎకరాలకు గాను 418మంది రైతులకు రూపాయలు 17లక్షలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షపాతిగానే ఉంటుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా రైతులకు అండగా నిలుస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి రైతును ఆదుకుంటామన్నారు. అంతేగాక ఇటీవల జరిగిన వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలకు పరిహారం త్వరలోనే రైతులకు అందుతుందన్నారు. కాగా రాష్ట్రంలోనే నర్సంపేట నియోజకవర్గానికి తగిన ప్రాధాన్యత అందించిన ముఖ్యమంత్రికి రైతాంగం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి, సొసైటి చైర్మన్లు, మండల పార్టీ బాధ్యులు, బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు పంట నష్టం చెక్కుల పంపిణి

**ఖానాపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

గత సంవత్సరం అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులకు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు రైతులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని దేశంలో రైతులకు నష్టపరిహారం చెక్కులను అందించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే అని అన్నారు. నియోజక వర్గంలో పంట నష్టం చెక్కులు రావడానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని బుదరావుపేట, ధర్మరావుపేట, ఖానాపురం, గ్రామాలకు గాను 9లక్షల 34వేల రూపాయులు చెక్కులు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపిటిసిలు కవిత రామస్వామి, పూలు, భారతి, సర్పంచ్‌లు రవి, చిరంజీవి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు బొప్పిడి పూర్ణచందర్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా మసీద్‌లో ఇఫ్తార్‌విందు పనులు ప్రారంభం

**నెక్కొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆదేశానుసారం నర్సంపేట అభివృద్ధి ప్రధాన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నాయకత్వంలో ఈ సందర్భంగా నెక్కొండ సొసైటి చైర్మన్ మారం రాము మాట్లాడుతూ ఇస్లాం మతంలో రంజాన్ నెలకు విశేష ప్రాధాన్యత ఉంది. ధానధర్మాలకు ప్రతీకగా ఈ మాసం నిలుస్తున్నది నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో శరీరం, ఆత్మలోని మలినాలు, ప్రక్షాళన, కావడంతో పాటు సర్వపాపాలు దహించుకుపోతాయని ముస్లిం మత పెద్దలు చెబుతారు. సూర్యోదయ సమయంలో సహార్ నుంచి సూర్యాస్థమయం సమయంలో జరిపే ఇఫ్తార్ వరకు మంచి నీళ్ల సైతం లేకుండా ఉపవాసం చేస్తారు ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి



రవీందర్‌రెడ్డి, కొమ్ము రమేష్‌యాదవ్, వీరభద్రం, కొనిజేటి బిక్షపతి, మహ్మద్ అమీర్, సుల్తానా రఫి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదును సవరణ చేయాలి



**దుగ్గొండి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

ఓటర్ జాబితలో మరణించిన ఓటర్‌ను తొలగించాలని నర్సంపేట ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. మండల తహసీల్దార్ కార్యాయలంలో గురువారం పిఎల్‌వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లినవారు ఓటరు జాబితాలో రెండు సార్లు పేర్లు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఓటరుజాబితాలో తప్పులు ఉంటే సవరణలు చేయాలన్నారు. బదిలిపై వెళ్లిన ఓటర్‌ను సవరణ చేయాలన్నారు. పిఎల్‌వోలకు తగు సూచనలు సలహాలు అందించారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంపత్‌కుమార్, డిప్యూటి తహసీల్దార్ తవజల్ హుస్సేన్, ఆర్ఐ ఆనందకుమార్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, జూనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, ఎఎస్‌వో పవన్‌కుమార్, వీఆర్వోలు నాగరాజు, సారంగం, సదానందం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



**నల్లబెల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఒక్కపొద్దు నిర్వహించిన ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపిపి పాపెపు రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని రంగాపురం గ్రామంలో గురువారం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ హిందు ముస్లిం బాయిబాయి అనే నినాదాంతో భారతీయులందరు ఒకటేనని ఆయన గుర్తు చేశారు. మతాలు వేరైనా సోదరభావం, స్నేహ సంబందాలు పెంచుకోవడం భగవంతుని కృప అని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కిష్టోజు రాంమూర్తి, స్తానిక ఎంపిటిసి సభ్యులు పాలెపు రవీందర్‌రావు, డైరెక్టర్ ఉప్పుల రవి, ముదుతనపల్లి రవి, శ్రీహరి, వేణు, సందీప్, మజీద్‌సాదర్‌సాబ్, అంజద్ అలీ, అల్లావుద్దిన్, యాకుబ్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.




## నూతన కాల్వర్టు పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్



**నర్సంపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

నూతన కాల్వర్టు పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినీ కిషన్ శంకుస్థాపన చేశారు. గురువారం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ 12వ వార్డు ఎన్టీఆర్ నగర్ కాలనీలో నూతన కాల్వర్టు పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినీ కిషన్ మరియు స్థానిక కౌన్సిలర్ ఎండీ మహబూబ్ పాషా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, క్లస్టర్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు రామగిరి రవి, టీఆర్ఎస్ నాయకులు పూర్ణచంద్రరావు, వెంకటేష్, గుడికందుల సంతోష్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి సాంబరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్వర్యంలో విద్యార్థులకు మెమోంటోలు అందజేత



**నర్సంపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

కమ్మపల్లి దాసరి సాంబరెడ్డి బి.ఏ మెమోరియల్ ట్రస్టు అధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2021-2022 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు మొదటి బహుమతి వి. శిరీష మరియు ఎం, సృజలనకు 10,000 రూపాయల చొప్పున అలాగే రెండవ బహుమతిని జి, గంగోత్రి మరియు ఏ. శ్రీజలకు 5000 రూపాయల చొప్పున ట్రస్టు నిర్వాహకులు దాసరి సాంబరెడ్డి కుమారులు అయిన దాసరి రాజిరెడ్డి మరియు రజనీకర్ రెడ్డి నగదు బహుమతి మరియు మెమోంటోలు విద్యార్థులకు అందజేశారు. అలాగే రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనంతగిరి శ్రీజ, తండ్రి పేరు శ్రీను విద్యార్థినికి పై చదువులకు అవసరమైన పూర్తి ఖర్చులను ట్రస్టు భరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు సారంగపాణి, జ్యోతి, గణేష్, మురళీధర్, వాణి, శోభన్, వెంకన్న మరియు ట్రస్టు సభ్యులు ప్రశాంత్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

**ఖానాపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

కులం పేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారిపేట సర్పంచ్ లావుడ్య రమేష్‌ను బుదరావుపేట గ్రామానికి చెందిన కొమ్ము రాములు, మోహన్‌లు కులం పేరుతో ఇష్టానుసారం దూషించినందుక కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# సమస్యలపై పట్టింపేది..?

-అదే తంతు అధికారుల వంతుగా మారెను
-మండల సభకు సర్పంచ్‌లంతా ఎగనామం పెట్టడం ఆశ్చర్యమే ..
-ఉదయం 10 గంటలకు కావాల్సి ఉండగా మధ్యాహ్నం 2 గంటలకు సభ ప్రారంభమైంది
-ముగ్గురే ఎంపీటీసీలు రాగ సభను ప్రారంభించిన ఎంపీడీవో
-భగీరథ నీళ్లపై భగ్గున మండిపడిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు
-సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎగనామం పెడితే అధికారులను అడిగేదెవరు ..?



**తాడ్వాయి, ప్రభాతవార్త :**
గ్రామాలలో నెలకొన్న సమస్యలపై పట్టింపేది .. అనే విధంగా మండల సభలు జరగడంపై ప్రజలంతా పెదవి విరుస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో అధ్యక్షతన మండల సభ నిర్వహించారు. అదే అధికారుల వంతుగా మారిందని విమర్శలు వస్తున్నాయి. మండల సభలో వ్యవసాయ శాఖ చేపట్టిన ఏవో జైసింగ్ మాట్లాడారు. గత ఏడాది వలనే ఈ ఏడాది కూడా పాడిపంటలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. వర్షాలు కూడా లాభ దాయకంగానే కురిసాయని అన్నారు. కాటాపురం, కొడిశెల, తాడ్వాయి ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చిన వాళ్ళకు గ్రామాలలో క్యాంపులకు వచ్చిన వాళ్ళకు మందులు పంపిణీ చేశామన్నారు. మిషన్ భగీరథ అధికారులు డీఈ, ఏఈలు మాట్లాడుతుండగా బీరెల్లి పంచాయతీ కార్యదర్శి చందులాల్ కల్పించుకుని సాగునీరు సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. తాడ్వాయి ఆరోగ్య కేంద్రంలో సైతం భగీరథ నీళ్ళు రావడం లేదని, పైపులు పగిలాయని డాక్టర్ చిరంజీవి తెలిపారు. ఎంపీపీ గొంది వాణిశ్రీ మాట్లాడుతూ .. మండల వ్యాప్తంగా ఇదే విధంగా ఉందన్నారు. ఏఈ నుండి సీఈ స్థాయి వరకు తాడ్వాయి వచ్చి పరిశీలించి వెళ్ళారే తప్పా సమస్యను పరిష్కరించలేదని మండిపడ్డారు. ఇదేమంటే చూస్తామని ఏఈ తెలపగా సభలో మిగతా అధికారులు పంచాయతీ కార్యదర్శులు గొళ్ళున నవ్వారు. ఐసీడీఎస్, విద్యాశాఖ, అడవి శాఖ, సహకార సంఘం పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, ఐటిడిఏ ఏటీడీవో, తహసిల్దార్, ఏజీఎస్ ఇంచార్జ ఏపీవో తమ పనులను తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి, మేడారం, ఊరట్టం, కాల్వపెల్లి, బయ్యక్కపేట, నార్లాపురం, కామారం, బందాల, లింగాల, గంగారం, కాటాపురం, దామరవాయి, పంబాపురం, బీరెల్లి, రంగాపురం గ్రామాల కార్యదర్శులు హాజరయ్యారు. సభ ఒకవైపు నడుస్తుండగా మరోవైపుగా సభ ముగియకముందే ఆయా శాఖల అధికారులు సభ నుండి వెళ్ళిపోవడంతో ఖాళీ కుర్చీలే మిగిలాయి. సభ ముగియగానే పరిశీలించగా 10 నుండి 15 మంది అధికారులు తప్పా మిగతావారంతా వెళ్ళిపోవడంపై ఎంపీడీవో ప్రసాద్, ఎంపీపీ గొంది వాణిశ్రీ, వైఎస్ ఎంపీపీ పాక కాంత, కాటాపురం ఎంపీటీసీ మేడిశెట్టి జయమ్మ అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విటల్‌రావు, టైపీస్టు వెంకటాద్రి, ఎంపీవో చందర్‌రావు, వెటనరీ వైద్యులు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

-సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



**ములుగు రూరల్ ప్రభాతవార్త:**
పవిత్ర రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య కుటుంబ సమేతంగా కలిసి సంతోషంగా జరుపుకోవాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. గురువారం ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ తస్లీమా తన భర్త అబ్దుల్ గఫార్‌తో కలిసి నిరుపేద ముస్లిం కుటుంబాలకు బియ్యం, సరుకుల, రంజాన్ సామాగ్రిని అందజేశారు. రంజాన్ పండుగ రోజున పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో తన భరత్వ అబ్దుల్ గఫార్‌తో కలిసి 65 కుటుంబాలకు రంజాన్ సామాగ్రిని అందజేశారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ.. ఇరుగు పొరుగును గౌరవించుకోవడంలోనే సమాజ శాంతి దాగుందని, శాంతియుతంగా ఉంటూ సోదర భావంతో అందరూ సమనత్వంతో మెలగాలని తస్లీమా అన్నారు. పండుగలు అందరికీ సమానమేనని భావంతో పేదలకు తమ వంతు సాయంగా అందిస్తున్నామని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణాలు మాఫీ చేయాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్**



**ములుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
రైతుల రుణాలు మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆఫీసులో జిలాల కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గఫూర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందాయని కేంద్రంలో బిజేపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభిస్తూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ఎరువులపై సబ్సిడీలను ఎత్తివేయడం, విద్యుత్ సవరణ బిల్లును తీసుకురావడం ఢిల్లీ రైతాంగ పోరాటంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వ్యవసాయ రంగంపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన విమరి ్శంచారు. రైతులకు గిట్టబాటు ధర లేక తీవ్ర ఆందోళన చెందుతున్న రైతులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన చెందారు. కేసిఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని అన్నారు. పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇచ్చేది లేదని బ్యాంకులు మొండికేశాయని, గత్యంతరం లేక అధిక వడ్డీలతో ప్రైవేటు అప్పులతో మోయలేని భారాన్ని రైతులు భరిస్తున్నారని ఆయన తెలిపారు. ధరణితో భూ సమస్య మొత్తం పరిష్కారం అవుతుందని తెలిపిన ప్రభుత్వం రైతులకు మరిన్ని సమస్యలు సృష్టించబడ్డాయని అన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పిన ప్రభుత ్వం ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుండు రామస్వామి, కంపెల్లి సురేష్, వర్కాపురం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు చట్టాల గురించి అవగాహన సదస్సు




**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
చల్వాయి రైతు సేవ కేంద్రంలో అగ్రిలీగల్ ఎయిడ్ క్లినిక్‌లతో రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ పీవీపీ లలిత శివజ్యోతి అన్నారు. గురువారం మండలంలోని చల్వాయి గ్రామ రైతు సేవ కేంద్రంలో రాష్ట్ర న్యా సేవ అధికార సంస్థల సూచనల మేరకు అగ్రి లీగల్ ఎయిట్ క్లినిక్‌ను జిల్లా ప్రధాన న్యామూర్తి పివిపి లలిత శివజ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శివజ్యోతి మాట్లాడుతూ.. రైతుల సమస్యలను ఈ క్లినిక్ ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. నకిలి విత్తనాలు మొలకెత్తనప్పుడు, పంట నష్టం జరిగినప్పుడు, పంట భీమా రాకపోతే నష్టపరిహారం జరిగితే, ఎరువులు, పరుగుల మందు, పంట రుణాలు, మార్కెట్‌లో అమ్మడానికి పోయినప్పుడు నష్టం జరిగుతుందని, ఇలా నిత్యం ఎన్నో సమస్యలతో రైతులు సతమతమవుతున్నారని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో చట్టాలు ఉన్నా వాటి గురించి రైతులు తెలియకపోవడం వలన రైతు చట్టాల గురించి, వాటిపై అవగాహన ఉండటం లేదన్నారు. కాబట్టి ప్రతి ఒక్క రైతులు ఈ యొక్క అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ని వినయోగించుకోని, రైతుల సమస్యలను పరిష్కరించుకోవాలి అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ.మాధవి కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ములుగు, ఎన్.శ్రీధర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ ఏటూరునాగారం, ఎమ్.జితేందరెడ్డి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ గోవిందరావుపేట, సిహెచ్.వేణుగోపాల్‌చారి ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ ములుగు, మేకల మహేందర్ ప్రధాన కార్యదర్శి బార్ అసోసియేషన్ ములుగు, న్యాయవాదులు ఓ.రాజేందర్, ఎమ్.విజయ్‌కుమార్, కే.ప్రణయ్‌ప్రసాద్, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ గోవిందరావుపేట, ఎంపీటీసీలు సిహెచ్.ఉమాదేవి, జి.నాగమణి, టి.హరిప్రసాద్, ఉపసర్పంచ్ చల్వాయి ఈ కార్యక్రమలో సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

# నియోజక వర్గంలో ఊరూర బిఆర్‌ఎస్ జెండా ఎగురవేయాలి

**త్వరలో పార్టీ నామినేటెడ్ పదవులు**
**25న ప్రతినిధుల సభను విజయవంతం చేయాలి**
**ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్**



**ములుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
పండుగ వాతావరణంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ జరుపుకోవాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, ఇంచార్జీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో విడి విడిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ మేరకు పార్టీ పటిష్టతకు సంబంధించి ఈ నెల 25 న జెండా పండుగ సందర్భంగా గ్రామంలో ఆయన గ్రామ శాఖ అధ్యక్షుడు విధిగా పార్టీ జెండా ఎగురవేయాలని, ఆ రోజు జరిగే ప్రతినిధుల సభకు ఆయా మండలాల ఇంచార్జీలు, మండల అధ్యక్షులతో స్థానిక పార్టీ శ్రేణులు సమన్వయం చేసుకొని జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్ లో జరిగే సభకు 11 గంటలకు ఖచ్చితంగా హాజరు కావాలని కోరారు. గ్రామాల్లో జరిగే జెండా పండుగ ఉద్దేశ్యం ప్రతి కార్యకర్తకు తెలియజేయాలని అన్నారు. అతి త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చేయడం జరుగుతుందని, ఈ నామినేటెడ్ పదవుల్లో ముఖ్యంగా రాష్ట్ర స్థాయి డైరెక్టర్లు, ములుగు మార్కెట్ కమిటీ, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వంటివి అధిక సంఖ్యలో ములుగు జిల్లాకు అందనున్నాయని, మండలాల వారిగా మొదటి నుండి పార్టీలో పనిచేసే కార్యకర్తలను గురించి వారి జాబితాను మండల పారీ ్టలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేసిడి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, చెన్న విజయ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయ రాం నాయక్, ములుగు జడ్పీటీసీ సకినాల భవాని, వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమ దేవి, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, జిల్లా నాయకులు మల్క రమేష్, తాహెర్ పాషా, రాసమల్ల సురేందర్, మల్లారెడ్డి, రామిడి రాజేందర్, ఖాజా పాషా, ముడుతనపల్లి మోహన్, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేష్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, గోవిందరావుపేట మండల అధ్యక్షులు దుబ్బల సమ్మయ్య, మంగపేట మండల అధ్యక్షులు కుదుముల లక్ష్మీనారాయణ, కొత్తగూడ మండల అధ్యక్షులు వేణు యాదవ్

# పంటనష్టం చెక్కుల పంపిణీ లిస్టులో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు

## ఆందోళన చేపట్టిన రైతులు

నడికూడ,ప్రభాతవార్త: గత సంవత్సరం వడగండ్ల వానకు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోగా ప్రభుత్వం వారికి నష్టపరిహారం ప్రకటించి చెక్కులు పంపిణీ చేసే క్రమంలో పంపిణీ లిస్టులో అక్రమాలు జరిగినట్లు పలువురు రైతులు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం నడికూడ మండల పరిధిలోని నడికూడ, రాయపర్తి, వరికోల్ గ్రామాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులు,మండల ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించి చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు ఆందోళన చేపట్టారు.

వడగండ్ల వానకు వాస్తవంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెక్కులు అందకుండా పంట వేయని వారికి పరిహారం ఇస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. అధికారుల సర్వే రిపోర్టులో అక్రమాలు జరిగినట్లు వారు ఆరోపించారు. రాయపర్తి గ్రామానికి చెందిన పలువురు రైతులు మీడియా సమక్షంలో మాట్లాడుతూ గత సంవత్సరం రాయపర్తి శివారు ప్రాంతంలో అకాల వడగండ్ల వర్షానికి మిర్చి,మక్క పంటలు భారీగా నష్టపోగా మంత్రి నిరంజన్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,జిల్లా అధికారులు పర్యటించి పంటలను పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా సహకారం అందుతుందని వారు తెలిపారని అన్నారు. అధికారులు సర్వే చేసిన ప్రకారం పరిహారం రాలేదని ఇందులో కూడా రాజకీయం చేశారని వారు ఆవేదన చెందారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులకు రైతుల మద్య కొంత వాగ్వాదం చోటుచేసుకుంది. పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలుపుతున్న వివరాల ప్రకారం అధికారుల సర్వే ప్రకారమే రైతులకు న్యాయం చేకూర్చే విదంగానే చెక్కులు ఇప్పించడం జరిగిందని తెలిపారు.రైతుల ఆరోపణల మేరకు చెక్ చేసి ఒక వేళ నిజమైన లబ్ధిదారులకు రాకుంటే వచ్చేలా చూస్తామని అన్నారు.ఇచ్చిన వాటిలో నిజమైన అర్హిదారులు లేకుంటే క్యాన్సిల్ చేస్తామన్నారు.

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి అందరికి న్యాయం చేస్తారు- ఎంపిపి మచ్చ అనసూర్య

ఈ సందర్భంగా నడికూడ ఎంపిపి మచ్చ అనసూర్య మాట్లాడుతూ కొంత మంది సర్వే నంబర్లు కరెక్టు లేక కొంత మిస్టేక్ జరిగింది.గత సంవత్సరం జరిగిన పంట నష్టానికి కొంత ఆలస్యమైనా రైతులకు సహకారం అందించడం జరుగుతుంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి,ముఖ్యమత్రి కేసీఆర్‌కు నడికూడ మండలం తరుపున దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.బాధపడుతున్న రైతులకు ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి తప్పకుండా అందరికి న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు.

### ముఖ్యమంత్రికి ప్రత్యేక దన్యవాదాలు - జెడ్పిటిసి కొడెపాక సుమలత

మండల పరిదిలోని నడికూడ,రాయపర్తి, వరికోల్ గ్రామాలలో వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది.రైతుల భాదలు చూసి సహకారం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు,పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.







# వేసవిలో దాహం తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

### పోలీస్ సిబ్బంది ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్



మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్20, ప్రభాతవార్త నిత్యం వివిధ కేసులపై పోలీస్‌స్టేషన్ నుండి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే సమయంలో పోలీస్‌సిబ్బంది ఎండ తీవ్రత పట్ల జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. గురువారం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం నుండి పోలీస్‌స్టేషన్‌కు వస్తుంటారని వారి దాహాన్ని తీర్చేందుకు అన్ని పోలీస్‌స్టేషన్‌లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎండాకాలం తప్పనిసరిగా నీటిని తీసుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఎస్పి రమణబాబు, రూరల్ సిఐ రమేష్, రూరల్ ఎస్సై రాంచరణ్, పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు మేయర్‌కు ఆహ్వానం

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ నడిబొడ్డున స్వయంభుగా వెలిసి అత్యంత ప్రాచీన ప్రసిద్ధిగాంచిన సాక్షాత్తు అమ్మవారు కొలువైన శ్రీ భద్రకాళి అమ్మవారు భక్తులకు కొంగుబంగారం అభయ మొసగే శ్రీభద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు-2023 ఈ నెల 22 శనివారం నుండి 3 మే బుధవారం వరకు భద్రకాళి ఆలయంలో నిర్వహించనున్న నేపథ్యంలో ఈ వేడుకల్లో పాల్గొనవల్సిందిగా భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి గురువారం నగర మేయర్ గుండు సుధారాణి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.



# అవినీతి మయంగా మారిన భూపాలపల్లి మున్సిపాలిటి

### టెండర్‌లు లేకుండా పనులు... మున్సిపాలిటిలో ఆ ఇద్దరిదే హవా..?



భూపాలపల్లి, ఎప్రిల్20, ప్రభాతవార్త భూపాలపల్లి మున్సిపాలిటి అవినీతి మయంగా మారిందని, చైర్మన్, వైస్ చైర్మన్‌లు కౌన్సిలర్‌ల ప్రమేయం లేకుండా టెండర్‌లు అప్పగించటం జరుగుతుందని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటి అవినీతిమయంగా మారిందని అనటానికి 20 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు చైర్మన్, వైస్ చైర్మన్‌ల మీద అవిశ్వాసం పెట్టడం నిదర్శనమని అన్నారు. మున్సిపాలిటిలో ఎటువంటి అభివృద్ధి పనులు జరిగినా చైర్మన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబులకు దక్కేలా చూస్తున్నారని, ప్రోటోకాల్ పాటించటం లేదని, కౌన్సిలర్‌ల తీర్మాణం లేకుండానే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించటం జరిగిందని ఆరోపించారు. మున్సిపాలిటిలో జరుగుతున్న అవినీతి విషయంలో రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు అంబాల శ్రీనివాస్, విడిదినేని అశోక్, పిప్పాల రాజేందర్, రవి, శ్రీనివాస్, రంజిత్, రజనీకాంత్, విజయ్, పృద్వీ, వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నది

### నిజంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదు..

### బీజేపీ పరకాల నియోజక వర్గ ఇంచార్జ్ డా.పెసరు విజయచందర్‌రెడ్డి



నడికూడ,ప్రభాతవార్త: గత సంవత్సరం పడిన వడగండ్ల వర్షాలకు నిజంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని బీఆర్ఎస్ పైరవీదారులకు మాత్రమే పరిహారం అందించారని బీజేపి పార్టీ పరకాల నియోజక వర్గ ఇంచార్జ్ డా.పెసరు విజయచందర్ రెడ్డి ఆరోపిస్తూ రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నడికూడ మండలంలో గత సంవత్సరం పడిన వడగండ్ల వానకు పంటలు పూర్తిగా పాడయి రైతులు భారీగా నష్టపోయారని మండల కేంద్రంలో దర్నా నిర్వహించి మిర్చి పంటకు లక్ష రూపాయలు. మక్క పంటకు యాభై వేల పరిహారం రైతులకు అందించాలని బీజేపి డిమాండ్ చేశామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 10 వేలు ప్రకటించి ఎకరాలకు మిర్చి పంటకు 5400,మక్కకు 3300 రూపాయలు ఇచ్చి రైతులను అవమానపరిచారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. అంతే కాకుండా నిజంగా నష్టపోయిన రైతులకు కాకుండా బీఆర్ఎస్ పైరవీదారులకు మాత్రమే పరిహారం అందించారని ఆయన ఆరోపించారు. కేంద్రం నుండి ఇచ్చే వాటికి కూడా అప్లై చేయలేదన్నారు. రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని దీనికి సీఎం కేసీఆర్,పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భాధ్యత వహించాలన్నారు. అధికారులు సర్వే చేసి నిజంగా నష్టపోయిన రైతులకు వారికి అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నదని వారికి న్యాయం జరిగే వరకు బీజేపి పోరాడుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# జడ్జిమెంట్ రాముందే నాపై ఆరోపణలు చేయడం హేయమైన చర్య

### కోర్టు దిక్కారం కింద పరువు నష్టం దావావెస్తా నా పై కక్షసాధింపు చర్యలు కావాలనే చేస్తున్నారు. సహకర సంఘం మాజీ చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 20: కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా జడ్జిమెంట్ రాకముందే నాపై ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని సహకర సంఘం మాజీ చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొసైటి లో నేను చేర్మన్ గా ఉన్నప్పుడు అవకతవకలు జరిగాయని కోర్టులో కేసు నడుస్తుండగానే జడ్జి మెంట్ రాక ముందే ప్రస్తుత చేర్మన్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. ప్రస్తుత చైర్మన్ పార్టీకి సంబంధించిన కిషన్ రావు 70 లక్షల ట్రాడింగ్ జరుగగా మీరెందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. రైతులకు సేవమరిసి రాజకీయ పలుకుబడితో అందరి మిద నిందలు వేయడం కరెక్ట్ కాదని అన్నారు రైతులకు వరి కోతలు ఇబ్బంది ఉండొద్దని ప్రస్తుత ఎమ్మెల్యే సతీష్ కుమార్ గారి చొరవతో సంఘానికి హార్వెస్టర్లు తీసుకొచ్చానని రైతులకు అందుబాటు ధరలో వరి కోత మిషన్ నడిపించానని అన్నారు. నేను మిషన్ నడిపిస్తే అవినీతి అని ఇప్పుడు అదే హార్వెస్టర్ సొసైటీలో ఖాళీగా ఉంది ప్రజాధనాన్ని రైతుల డబ్బుంతా దుర్వినియోగం చేస్తూ అవసరం లేని వాటిని అవసరంగా మారుస్తున్నా రని అన్నారు. వరి ధాన్యం కొండ్రాల నుండి వెళ్లిన ట్రాక్టర్లకు ప్రభుత్వం ట్రాన్స్ పోర్ట్ చార్జీలను ఇస్తుందని ఆ చార్జీలను చైర్మన్ రైతులకు ఇస్తున్నాడా? అని అన్నారు. రైతులకు భార్దన్ ఇవ్వాలంటే కక్కుర్తి పడి డబ్బులు వసూళ్లకు పల్పడుచున్నరని ఉసురు



తాకుతదని అన్నారు నేను చైర్మన్ గా ఉన్న కాలంలో సొసైటీ సంఘాన్ని రైతుల సంఘంగా మార్చానని ప్రస్తుత చైర్మన్ రాజకీయ పలుకుబడిలో రైతులను విస్మరిస్తురని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో గోలి రాజేశ్వర్ తో పాటు తోకల శ్రీనివాస్, కడారి మహిపాల్, బొంకురి ఐలయ్య, బొజ్జ గోపాల్, అంబల రాజు, బొంకురి యాదగిరి, మొదలగువారు పాల్గొన్నారు.

# గుడిసేవాసుల కోసం తూర్పులో ఉచిత మీ సేవ కేంద్రాలు

## డా.బిఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం

## హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని, ఉప మేయర్ రిజ్వాన షమీం మసూద్

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 36వ డివిజన్ జ్యోతిబసు నగర్‌లో గుడిసేవాసులకు పట్టాలందించడమే ధ్యేయంగా జీవో 58,59 అమలుకై ఉచిత మీసేవ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ హాజరై ప్రారంభించారు. అనంతరం 20వ డివిజన్ కాశిబుగ్గ అంబేడ్కర్ కాలనీలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎంపీ పసునూరి దయాకర్, కార్పొరేటర్ గుండేటి నరేందర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్(3) ద్వారా కేసీఆర్ నాయకత్వనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని దేశంలోనే అతి పెద్ద 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా రాష్ట్ర సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టి ఆ మహానియుణ్ణి గౌరవించుకోవడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ అభివృద్ధి దిశగా తీసుకొని ముందుకు పోతున్నామని గుడిసేవాసులకు,దళిత కాలనీలలో వాడవడన అద్భుతమైన రోడ్లు వేశమని సీఎం కేసీఆర్ నాయకత్వన అన్నీ రంగాల్లో దూసుకొని పోతున్నామని వారు తెలిపారు.3800 కోట్లతో తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నంబర్‌వన్‌గా నిలుపుతున్నామన్నారు.నిరుపేద బిడ్డలకు పోటీ పరీక్షలకు సంసిద్ధం చేయడం కోసం 110 రోజుల పాటు ఉచితంగా కోచింగ్, భోజనం, స్టడీ మెటీరియల్ అందించామన్నారు. నాణ్యమైన విద్య వైద్యం కోసం 1100 కోట్లతో హాస్పిటల్, నియోజకవర్గంలో 7 గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఇన్ని రోజులు కనిపించని నాయకులు కల్లబొల్లి మాటలు చెప్తూ ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడపాలని చూస్తున్నారని వారికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. రంజాన్ సందర్భంగా ఎల్బీనగర్‌లో సర్వమత సమ్మేళనం చారిటబుల్ ట్రస్ట్ ఓల్డేజ్ హోమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుపేద మైనారిటీలకు రంజాన్ కిట్లను ఎమ్మెల్యే నరేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహమ్మద్ ఫుర్ఖాన్, సరేష్ జోషి, సోమిశెట్టి ప్రవీణ్, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, మైనారిటీ పెద్దలు, డివిజన్ల అధ్యక్షులు, ఎం.డి ఇగ్బాల్, సింగారపు చిరంజీవి, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు, డివిజన్ ముఖ్య నాయకులు, దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు




**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 20:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు స్వర్ణాంధ్ర ప్రదేశ్ రూపకర్త శ్రీ నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పు నియోజక వర్గంలో టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆసియాలోనే అతిపద్ద వ్యవసాయ మార్కెట్‌లో భారీ కేక్ కట్ చేసి స్థానికి పేద ప్రజలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిలువేరు రవిందర్ మాట్లాడుతూ వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను చంద్రబాబు నాయుడు ఆ కాలంలోనే పూర్తిచేసి ప్రజలకు అందజేయడం జరిగిందని అన్నారు. అదేవిందంగా డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీలేని ఋణాలు ఇచ్చి మహిళా సాదికారితకు మార్గం చూపిన మహానీయుడని అన్నారు. మహిళలు కట్టెల పోయ్యితో ఇబ్బందులు పడుతున్నారని దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొయ్యిలను అందించాడని తెలిపారు. యువతకు సిఎంఈవై పథకం కింద ఆర్ధిక సహాయం చేసి వారి జీవనోదిపాధి కల్పించిన గొప్ప నాయకుడు అన్నారు. ప్రజల గుండెల్లో తెలుగుదేశం జెండా పదిలంగా ఉందని చెప్పేసి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే సిద్ధాంతంతో పుట్టిందని తెలుగు ప్రజలు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా తెలుగుదేశం పార్టీ నిలిచి పోతుందని ఈ సంధర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజవర్గం టిడిపి నాయకులు స్థానిక ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోమాత సకల దేవతల స్వరూపం

## అమావాస్యకు గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ నగరం ప్రాచీన చరిత్రకు నిలయమైన శ్రీగోవిందరాజస్వామి ఉత్సావమూర్తులు కొలువైన ఆలయము నందు గోవిందాంద్రి గోశాల వ్యవస్థాపకులు శ్రీవరయోగుల లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో గురువారం చైత్ర అమావాస్య సందర్భంగా గోపాలకృష్ణ ఆరాధన గోపూజలు విశేషించి పితృదేవతలను ప్రీతి అర్థం పితృపూజలు మొదలైన కార్యక్రమాలను ఉడిపి శ్రీకృష్ణ దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీకంఠఅడిగా వారి పర్యవేక్షణలో పెద్ద ఎత్తున పూజ కార్యంక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ నగరం నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి గో సేవా, గో పూజా కార్యక్రమాలను దంపతులతో కలిసి వైభవోపేతంగా నిర్వహించబడింది. పై కార్యక్రమాలలకు గోవింద ద్రిగోషాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి, గోవిందరాజస్వామి, దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామిలతో పాటు ఆలయ అర్చకులు, స్థానికులు కుటుంబ సభ్యులతో విచ్చేసి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజానంతరం విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించ డంతో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉండిపి కృబుష్ణ దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ కంఠ అడిగాకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి శేశ వస్త్రములు అందించి పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.



# వి.వి.ఎచ్ ఐఐటి విధ్యార్ధులకు సర్టిఫికెట్లు ప్రదానం



**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 20:**

గ్రేటర్ వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటలోని వాణివిద్యానికేతన్ పాఠశాలలో ఐఐటి విద్యార్ధులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానోత్సవంకు ముఖ్య అతిధిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఎస్ఆర్ఆర్ తోట పరిసర ప్రాంతాల్లోని విధ్యార్ధులకు విశిష్ట విధ్యను వినమ్రతను క్రమశిక్షణను అందిస్తూ ఎంతో మంది విధ్యార్ధులను ఉన్నత స్థాయికి ఎదిగేందకు కృషిచేసిన యాజమాన్యానికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు. విధ్యార్ధులు పట్టుదలతో చదివి ఉన్నత విధ్యను అభ్యసించి గొప్పస్థాయికి ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పోరేటర్ పల్లం పద్మ రవి, 33వ డివిజన్ కార్పోరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ సామల స్వరూప సుధాకర్, సోమిశెట్టి ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు పొగాకు సంధీప్, బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్, బత్తిని రంజిత్, కస్తూరి వంశీ, మేరుగు శ్రీధర్, కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పాలిటెక్నికల్ కళాశాలకు ఎన్.బి.ఎ గుర్తింపు రావడం గౌరవప్రదం

## తెలంగాణ జెఎసి రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్‌కుమార్

**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 20:**

వరంగల్ నగరంలో మహిళా పాలిటెక్నిక్ విధ్యార్థినికులకు అత్యుత్తమైన విధ్యాబోదనను అందిస్తున్న మహిళా ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ (ఎన్.బి.ఎ) గుర్తింపు రావడం గౌరవప్రదం అని తెలంగాణ పాలిటెక్నిక్ విధ్యార్ధుల జెఎసి రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్‌కుమార్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం వరంగల్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విధ్యార్ధుల జెఎసి మహిళా నాయకురాలు శెట్టిపల్లి సౌమ్య వంగలపల్లి హరితలతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ డిశోభారాణికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాలిపెక్నిక్ విధ్యార్థి జెఎసి నాయకులు బానోతు బెంకన్న నాయక్, పెందోట ప్రణయ్, సింగారపు రవితేజ, తూర్పాటి మనోజ్, కరట్లపల్లి సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.



# నెల రోజులు నిర్విరామంగా డాక్టర్లకు సన్మానం

## బిజెపి యువ నాయకులు అడెపు శ్రీనివాస్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 23వ డివిజన్‌కు చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు అడెపు శ్రీనివాస్, కంటి వైద్య నిపుణులు గంగుల ఆకాంక్ష ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్విరామంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి సుమారు 4500 పేద ప్రజలకు వైద్య సేవలతో పాటు దాదాపు 360 మందికి ఉచితంగా కంటి అద్దాలను అందించడం జరిగింది. ఇందులో భాగంగా కంటి వైద్య పరీక్షలను చేసుకున్న సుమారు 270 మందికి అందుబాటులో లేని కంటి అద్దాలను కూడా ఆర్డర్ పై ప్రజలకు అందించడం జరుగుతుందని ఆడెపు శ్రీనివాస్ తెలిపారు. నెల రోజుల పాటు స్థానిక ప్రజలకు వృద్దులకు ఉచిత కంటి వైద్య సేవలు అందించినందుకు గాను బిజెపి రాష్ట్ర నాయకులు అడెపు శ్రీనివాస్ గురువారం డాక్టర్ గంగుల ఆకాంక్ష, నాగబెల్లి స్వాతి, కనకం రమ్యమలతో పాటు వైద్య స్బిబందికి పుష్పగుచ్చాలను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా.గంగుల ఆకాంక్ష మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడమే కాక మా వైద్య సిబ్బందికి ఎంతగానో సహకరించిన ఆడెపు శ్రీనివాస్‌కు ప్రత్యేక కృజ్ఞతలు తెలిపారు.



# రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

**-కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. మండలంలోని నమిలిగొండ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే రాజయ్య గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**-కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..**

మండలంలోని నమిలిగొండ, తాటికొండ గ్రామాల్లో ఐకేపీ మహిళ సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు మేలు చేయాలనే రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం గాలిగుట్ట తండా వద్ద బీటీ రోడ్డుప నులను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్



కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెటన చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్‌లు తాటికొండ సురేష్‌కుమార్, ద్యాగల ఉప్పలస్వామి, ఏపీఎం కవిత, ఏవో చంద్రన్ కుమార్, నాయకులు మోటం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అనుబంధాల బలమే బలగం




**జనగామ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** బలగం చిత్రం బంధాలు, ఆత్మీయ అనుబంధాల సామూహిక బలమని బలగం ఫేం కొమురయ్య పాత్రధారి కేతిరి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని సరస్వతి శిశు మందిర్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. చిత్రంలో కొమురయ్య పాత్ర బలీయమైనదన్నారు. సరస్వతి శిశుమందిర్ విద్యార్థిగా ఉపాధ్యాయునిగా సమాజంలోని పరిస్థితులను ఆకళింపు చేసుకుని పాత్రలో నటించానన్నారు. సమాజంలో నిబద్దత గల వ్యక్తులే కొమురయ్య పాత్రకు స్ఫూర్తి దాయకమన్నారు. ఇప్పటివరకు 200నాటకాలు, 34చిత్రాల్లో నటించానని, తన 35వ చిత్రమే బలంగం సినిమా అన్నారు. అంతకు ముందు కొత్త పోరడు చిత్రంలో బట్టల వ్యాపారిగా నటించిన అనుభవంతో బలగం సినిమా చేశానన్నారు. చిత్రంలో తన చావు తాను చూసుకోవడం ఒక అనుభూతి అని, తనభార్య కొమురయ్య పాత్రను జీర్ణించుకోలేక బలగం సినిమా ఇంతవరకు చూడలేదన్నారు. దిల్‌రాజు నిర్మాణ సారథ్యంలో వేణు దర్శకత్వంలో నలుగురికి ఉపయోగపడే సినిమాలో నటించడం తనకెంతో సంతోషకమన్నారు. కార్యక్రమంలో శిశు మందిర్ కార్యవర్గం బుస్సా సిద్దేశ్వర్, జైన రమేష్, గందె వేణు, డాక్టర్ మాచర్ల భిక్షపతి, విజిల్ ఈశ్వర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుచేయడమే కేసీఆర్ లక్ష్యం

**- ఎమ్మెల్యే రాజయ్య**

**జఫర్‌గడ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రైతును రాజు చేయాలన్నది సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని తిడుగు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వరయంలో యాసంగి ధాన్యం కొనుగోలు, ఉప్పుగల్ గ్రామంలో ఐకేపీ మహిళ సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చే ముందు రైతులు ఆరబెట్టి 17తేమశాతం ఉండేవిధంగా చూసుకుని



తీసుకరావాలని రైతులకు సూచించారు. ఎండాకాలం కావున కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేస్తూ నీడకోసం డేరాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, రైతులు పండించిన ఆఖరి గింజవరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని రైతులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, వైస్‌ఎంపీపీ కొడారికనకయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కడారి శంకర్, మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించిన ఎంపీపీ



**కొడకండ్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గురువారం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను ప్రారంభోత్సవం చేసి కంటివెలుగు శిబిరంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంద్రనాయక్, స్థానిక సర్పంచ్ పుస్కురి శోభరాణి సంపత్‌రావు, ఎంపీటీసీ రాంకోటీలు అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు కాటూరి కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ గుండెబోయిన ఉప్పలయ్య, రైతుసేవా సహకార సంగం డైరెక్టర్ గుండెబోయిన ఉప్పలయ్యగౌడన, మండల సమన్వయ కమిటీ సభ్యులు కిష్టయ్య, వార్డు మెంబర్ జిట్టబోయిన ఉప్పలయ్య, పన్మటింటి పర్శరాములు, నామాల శ్రీనివాస్, అంజయ్య, సోమన్న, అంజయ్య, డాక్టర్ పేరం వర్షిని, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జనగామ వార్త

## కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని రాఘవపూర్, శివునిపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామాల్లో నిర్వహించబడుతున్న కంటివెలుగు క్యాంపులను, నర్సరీలను, పల్లెప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్, మన ఊరు మనబడి పనులను జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయుటకు ఎంఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ, మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్స్, వైద్యసిబ్బంది కృషి చేయాలని అన్ని గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలన్నారు. నర్సరీల్లో డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుచున్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వెంటవెంటనే పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రవీందర్, వైద్యాధికారి డాక్టర్ అశోక్‌కుమార్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఎంపీవో సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తిరునగరి శ్రీకాంత్, సత్యనారాయణ, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్నల కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

**-అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గురువారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అధ్యక్షతన ఆయన ఛాంబర్‌లో జిల్లాస్థాయి మొక్కజొన్నల కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తొమ్మిదివేల ఎకరాలలో మొక్కజొన్న పంటలుసాగుచేశారని అందులో 15వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలు దిగుబడి కాగా వాటి కొనుగోలుకు జిల్లాలో మూడు కేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, జఫర్‌గడ్‌లో ప్రదేశాలను గుర్తించామని అన్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే కొనుగోలు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో మార్కెఫెడ్ డీఎం డి.మహేష్; డీసీఓ కిరణ్‌కుమారన, డీసీఎస్‌వో ఎం.రోజారాణి, డీఎంఓ నాగేశ్వర శర్మ, డీఎం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, డీపీఎం రాజేంద్రప్రసాద్, వ్యవసాయశాఖ అధికారి శిరీష పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

**దేవరుప్పుల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని ధర్మాపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రిఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ మన రాష్ట్రంలోనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ఆఖరి గింజవరకు ధాన్యం కొంటామని, రైతులు బాగా ఆరబోసి నిర్ణీత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలను ధాన్యం తేవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# పాలకుర్తి వార్త

## 27న స్ట్రీట్‌కార్నర్ మీటింగ్‌కు స్థలపరిశీలన



**జనగామ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** సీఎల్పీ నేత భట్టివిక్రమార్క చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం జనగామ నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా జనగామలో ఈనెల 27న స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడంకోసం గురువారం పట్టణంలోని చౌరస్తాలో స్థలాన్ని మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య పర్యవేక్షించారు. అదేవిధంగా ఆత్మీయ పలకరింపులో భాగంగా జనగామ పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాశెట్టిహరిసేట్, ప్రముఖులు లక్ష్మణ్‌సింగ్, బీఎస్ మెడికల్ స్టోర్ రవీందర్‌లను కలిసినట్లు తెలిపారు. అనంతరం జనగామలోని ప్రముఖ వైద్యులు రాజమౌళిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

# నోటుకు ఓటుకొని కోట్లు దండుకునే విషసంస్కృతి పోవాలి



**జనగామ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఎన్నికల్లో నోట్లు, ఓట్లు కొనే విషసంస్కృతి లేకపోతే కమ్యునిస్టులే గెలుస్తారని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిహెచ్.రాజారెడ్డి అన్నారు. గురువారం జనగామలోని గబ్బెడి గోపాల్‌రెడ్డి భవన్‌లో నియోజకవర్గ ఎన్నికల కమిటీ సమావేశం కామ్రేడ్ అందే అశోక్ అధ్యక్షతన జరిగింది. సమావేశంకు ముఖ్య అతిథిగా సిహెచ్.రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో నోట్లు ఇచ్చి ఓట్లు కొని కోట్లు దండుకునే విషసంస్కృతి పోవాలంటే దమ్ముంటే నీతి నిజాయితి ఉంటే ప్రజలకు సేవ చేయాలని, ధామాషా ఎన్నికల విధానాన్ని అమలు జరిపి ప్రజల్లో ఎవరిస్థానం ఏమిటో తెలిపోతుందన్నారు. నియోజకవర్గంలో నేడు ఉన్న అస్థిర రాజకీయ పరిస్థితుల్లో కమ్యునిస్టు పోటీ చేస్తే మంచిదని కొందరు వ్యక్తులు, ప్రజలు ఒత్తిడి తెస్తున్నారని, ఈవిషయంపై రాష్ట్ర నాయకత్వంతో చర్చించి వారు తీసుకునేనిర్ణయానికి కట్టుబడి పని చేయాలని కార్యకర్తలను రాజారెడ్డి కోరారు. సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, జిల్లాసహాయ కార్యదర్శి ఆదిసాయన్న, మంగళంపల్లి జనార్దన్, ప్రశాంత్, మల్లేశం, కుమారస్వామి, భూమయ్య, చారి, పాండు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**పాలకుర్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని ఈరవెన్ను గ్రామంలో ఆత్మీయ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామసర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబు, ఎస్ఐ యాకూబ్ హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని బస్టాండ్ వద్ద స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చలివేంద్రాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో సంస్థ చేసునతన్న సేవలను కొనియాడారు. మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, అనుముల మహేందర్, ఎం.కేశవరావు, ఎ.మదార్, అనంతుల పురుషోత్తం, జక్కులరాజు, రాజు, వెంకటేశ్వర్లు, తొడుసు మల్లేశ్, కారోబార్ కుమార్, సత్యనారాయణ డీలర్‌బాబు, ఉపేందర్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు సీఎం సహాయ నిధి

**కొడకండ్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని నర్సింగపురం గ్రామానికి చెందిన ముత్యం సోమ నర్సయ్య భార్య ధనమ్మ, కుమారుడైన వినయ్‌లకు లక్షరూపాయల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును స్థానిక సర్పంచ్ దండెంపల్లి శ్రీలత సోమయ్య అందచేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తు వారి ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, వార్డుసభ్యులు నూనెముంతల ఎల్లగౌడ్, యూత్‌నాయకులు ముత్యం మధు, సీనియం నాయకులు కప్పల రాజు, సపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు

**రఘునాథపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నారాచంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను గురువారం మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, మాజీఎంపీటీసీ ఎడ్ల బాలక్క, టీడీపీ రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం, ఉమ్మగోని నర్సయ్య, జిల్లా నాయకులు కెతావత్ ఈర్యనాయక్, బైరగోని బాలయ్య, కొమురాజి, మండల నాయకులు జెరిపోతుల రవీందర్, పిన్నింటి మల్లయ్య, పన్నాల శ్రీనివాస్, ఉమ్మగోని శ్రీహరి, వెంకటరమణ, రవి,నర్సయ్య, బుచ్చిరెడినడ, సుమన్, శ్రీనివాస్, యాదగిరి, మధుసూదన్, ఎండి.జహంగీర్, అశోక్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ప్రశ్నించేది ఎవరు?



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది ఎవరు .. అనే విషయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ ఉత్కంఠ పెరుగుతున్న నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై ఏ మాత్రం మాట్లాడతారో ఈ సమావేశం సాక్షిగా ప్రజానీకం ఎదురుచూస్తున్నారు. ప్రధానంగా మండలంలో ఎండాకాలం త్రాగునీటి సమస్య ప్రధాన చర్చనియాంశం కానుంది. మిషన్ భగీరథ త్రాగునీటిపై ఎలా మాటాడతారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ త్రాగునీరు అందుతుందా లేదా ఇప్పటికీ ఇంకా కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ల నిర్మాణం పూర్తి కాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా మురికి నీరు వస్తానే ఉంది. దీనిపై ఎంపీటీసీలు సర్పంచలు ఎలా మాట్లాడతారో వేచి చూడనున్నారు. ఈ మధ్యకాలంలో అనేక గ్రామాల్లో సిసి రోడ్డు నాణ్యత లోపంతో పగుళ్లు పట్టి ఉన్నాయి. మరికొన్ని చోట్ల అవసరంలేని ప్రాంతాలలో కూడా సిసి రోడ్లు వేసుకోవడం జరిగింది. దీనిపై ఎలా స్పందిస్తారు ప్రజలు వేచి చూడనున్నారు. నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం కాలువల లీకేజీలు లక్నవరం, గుండ్లవాగు ప్రాజెక్టుల పరిస్థితి ప్రధాన కాలువలపై ఎవరు మాట్లాడాతారు ఏది ఏమైనా శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే తీరును ప్రజాప్రతినిధుల వాగ్దాటిని మండల ప్రజానీకం ఆసక్తిగా గమనించనున్నారు.

## విద్యుత్ సబ్ స్టేసన్‌ను ముట్టడించిన కాంగ్రేస్

### రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

### కిసాన్ కాంగ్రేస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్

### టీపీసీసీ సభ్యులు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంరెడ్డి

**ములుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త** కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ములుగు సబ్ స్టేషన్‌ను ముట్టడించి ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గొల్లపల్లి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కరంటు ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆయన అన్నారు. ప్రజలపై కరెంటు చార్జీల రూపంలో రూ. 16 వేల కోట్ల భారం వేయాలని ప్రభుత్వం చూస్తుందని ఆయన విమర్శించారు. యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఫిషర్ మెన్ జిల్లా కంబాల రవి, కాంగ్రేస్ ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్‌లు బొక్క సత్తిరెడ్డి, పన్నాల ఎల్లారెడ్డి, నాయకులు పల్లె జయపాల్ రెడ్డి, రహీమోద్దీన్, కూనూరు అశోక్ గౌడ్, కుమార్ గౌడ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# విద్యుత్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలి

**-కార్యానిర్వాహణ అధ్యక్షులు నాగుల తిరుపతి రెడ్డి**

**-25నుండి విద్యుత్ రంగంలో సమ్మె సైరన్**

**-సమ్మె నోటీసును అందజేసిన విద్యుత్ సంఘం నాయకులు**



*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్(హెచ్.82) ఆధ్వర్యంలో ఈనెల 25 ఉదయం 8గంటల నుండి విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మె చేయనున్నట్లు తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్(హెచ్.82) ఎన్పిడిసిఎల్ కంపెనీ కార్యానిర్వాహణ అధ్యక్షులు నాగుల తిరుపతి రెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఒకే సంస్థలో రెండు వేర్వేరు సర్వీసు రూల్స్ ఉండడం వల్ల స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపిఎస్ఈబి సర్వీసు రూల్ ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులకు అమలు చేయాలని, అర్హతను బట్టి జేఎల్ఎం.ఏడిసి.జేపిఏ సబ్ ఇంజనీర్ డిపార్ట్‌మెంట్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని, బేసిక్‌ను సరిజేసి 50%ఫిట్‌మెంట్ ఇవ్వాలనే మూడు ప్రధానమైన డిమాండ్లతో పాటు అన్‌మెన్ గ్యాంగ్ కార్మికులకు ఆర్టిజన్స్‌గా గుర్తించాలని, అలాగే మొత్తం 15డిమాండ్స్‌తో డివిజన్, సర్కిల్ కార్యాలయాల ముందు శాంతియుత నిరసన తెలుపుతూ గత నెల 14న వరంగల్ విద్యుత్ భవన్, గత నెల 24న హైదరాబాద్ విద్యుత్ సౌధ వేల మంది కార్మికులతో ముట్టడి చేసిన ఫలంలం లేకపోవడంతో సమ్మె నోటీస్‌ను జయశంకర్ భూపాలపల్లి, ములుగు రెండు జిల్లాలకు సంబంధించిన ఎస్ఈ మల్లూర్ నాయక్‌కు సమ్మె నోటీస్‌ను ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే భూపాలపల్లి డివిజనల్ ఇంజనీర్ నాగరాజుకి సమ్మె నోటీసును అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్(హెచ్.82) ఎన్పిడిసిఎల్ కంపెనీ కార్యానిర్వాహణ అధ్యక్షులు నాగుల తిరుపతి రెడ్డి తెలిపారు. ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులు జూనియర్ లైన్‌మెన్‌లు, అన్‌మ్యాన్డ్ గ్యాంగ్ కార్మికులు భారీ ఎత్తున సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్టిజన్స్ నాయకులు తిప్పారపు రాజు, కడారి ధనుష్, వి.ప్రసాద్, సుదర్శన్‌లు యూనియన్‌లకు అతీతంగా పాల్గొన్నట్లు తెలిపారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్నాగారం, ములుగు

## అపరిశుభ్ర కార్యాలయమా..మండల ప్రజాపరిషత్ కార్యాలయమా..?

*రేగొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*




మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు వివిధ గ్రామాల నుంచి అనేక మంది వచ్చి సమస్యలు, పథకాల కోసం తెలుసుకోవాల్సిన ప్రధాన కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం కానీ గతంలో కార్యాలయంలో పైన వ్యవసాయ అధికారుల, జాతీయ ఉపాధి హామీ కార్యాలయం ఉండేది కానీ ప్రస్తుతం నూతనంగా నిర్మించిన భవనాలకు అట్టి కార్యాలయాలు వెళ్లిపోవడం వల్ల అక్కడ ఉన్నటువంటి వస్తు సామాగ్రి అంతా చెల్లాచెదురుగా పడిపోయి ఉన్నట్లు అక్కడి అధికారులు ఎవరూ కూడా చెల్లాచెదురుగా పడి ఉన్న వస్తు సామాగ్రిని ఎవరూ పట్టించుకోకుండా ఎవరి పనులకు వాళ్లే నిమగ్నమై పోతున్నారే తప్ప కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సి నటువంటి బాధ్యత ఎవరు కూడా పట్టించుకోవడం లేదా...అని అక్కడికి వచ్చినటువంటి ప్రజలు ఎద్దేవా చేశారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

**-రూ.35వేల ఆర్థిక సహాయం**

*చిట్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*



మండలకేంద్ర శివారు క్రోసూరుపల్లికి చెందిన గాజ శైలజ భర్త సాంభయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందాడు. శైలజ కుటుంబ సభ్యులను 1990-91బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు పరామర్శించి, రూ.35వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనతికాలంలో శైలజ భర్తను కోల్పోవడం తమను దిగ్భ్రాంతికి గురి చేసిందని పూర్వ విద్యార్థులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం శైలజ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.35వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగేశ్వరరావు, డాక్టర్ నవీన్, పిట్టల రవీందర్, సుబ్బారావు, సాద నంద కుమార్, ఆకుల రవీందర్, సామల రమేష్, కొండ్ర రమేష్, క్యాతం మార్కండేయ, గడ్డి రాజ్ కుమార్, అల్వాల సాంభయ్య, రేణిగుంట్ల మల్లయ్య, భగవతా చారి, నూక అశోక్, వకుల శ్రీరాములు, అనగాని రవీందర్, గంగాధరి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పబ్బం కోసం ఆరోపణలు చేస్తున్న యూనియన్‌లు

*భూపాలపల్లి, ఏప్రిల్20, ప్రభాతవార్త*

కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవటం కోసం కొంత మంది ఇతర సంఘాలకు చెందిన నాయకులు డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో ఆరోపణలు చేస్తున్నారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మాజీ బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య అన్నారు. సింగరేణిలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసిఆర్ భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి చొరవతో 994 డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను నిర్మించటం జరిగిందని అన్నారు. అట్టి క్వార్టర్స్‌ను మే 3న భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న కార్మికులకు అప్పగించటం కోసం ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. ఈక్రమంలో కొన్ని యూనియన్‌లకు చెందిన నాయకులు రామప్ప కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను ప్రవేట్ వారికి కేటాయించుటకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారని, కేవలం తమ పబ్బం గడుపు కోవటం కోసం ఇటువంటి ఆరోపణలను బిఆర్ఎస్, టీబీజీకేఎస్‌పై చేయటం జరుగుతుంద న్నారు. ఇటువంటి మోసపూరిత ప్రచారాలను నమ్మరాదని బడితెల సమ్మయ్య కార్మికులను కోరారు.



## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

*రేగొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సైబరాబాద్ సృష్టికర్త, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భవిష్యత్తు తరానికి దిశా నిర్దేశం చేయగలిగిన ఆదర్శ నాయకుడు తెలుగుజాతి ప్రాంతాలకతీతంగా గర్వించదగ్గ అభిమాన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ గురువారం మండలకేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గాజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గాజె శ్రీనివాస్ మాట్లాడుతూ..అభివృద్ధికి సుపరిపాలనకు ప్రజాస్వామ్య పాలన ఎలా ఉంటుందో దేశానికి తన ఆచరణతో చూపెట్టిన వ్యక్తి నాయకుడు నారా చంద్రబాబు నాయుడని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లేష్, సురేష్, శివాజీ, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపేట గ్రామంలో ఇంటింటికి సీపీఐ

*భూపాలపల్లిరూరల్, ఏప్రిల్20, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట గ్రామంలో గురువారం ఇంటింటా సీపీఐ పార్టీ ప్రచార కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుదుల వెంకటేష్ హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించటంలో పాలక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో పేద మధ్య




తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని, రైతులకు గిట్టుబాటు ధరలేక చేసిన అప్పులు తీరక మనోవేదనకు గురై ఆత్మహత్యలు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు కారుచౌకగా కట్టబెడుతూ దేశంలో లాభాలతో నడుస్తున్న పలు సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ హటావో...దేశ్‌కి బచావో సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు తెలంగాణలోని 119 నియోజక వర్గాల్లో ఇంటింటికి సీపీఐ పార్టీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపి ప్రభుత్వాని గద్దెదింపటం కోసం కార్యకర్తలు శ్రమించాలని కోరారు. నాయకులు కాజా, గండి సుమ, తాళ్ల వైకుంఠం, రాసపల్లి భద్రయ్య, కుమారస్వామి, ఇందిర, సమ్మయ్య, మోహిన్, రమణాచారి, సుధాకర్, పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన సింగరేణి జీఎం

*భూపాలపల్లి, ఏప్రిల్20, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంధాలయం, ఇంటిలిజెన్స్ విభాగం నిర్మాణ పనులను గురువారం సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రంధాలయం కోసం పైలెట్ కాలనీలోని ఆరు క్వార్టర్స్‌ను ఆలాట్ మెంట్ చేసి అనుకూలంగా మార్పులు చేయటం జరుగుతున్నది. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, డీజీఎం సివిల్ సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం, సివిల్ ఇంజనీర్లు బాలరాజు, వేణు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

*మహబూబాబాద్, ఏప్రిల్20, ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను గురువారం టిడిపి కార్యాయలంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండునూరెళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాము. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైటెక్‌సిటి, ఔటర్ రింగ్‌రోడ్, విమానాశ్రయం ఏర్పాటు చేయడమే గాక ప్రతి గ్రామంలో సిసిరోడ్లు, వాటర్‌ట్యాంకగ్‌లు, జన్మభూమి కార్యక్రమంలో తండాలకు రోడ్లు, పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని కల్పించిన ఎకైక నాయకుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఈదూలపూసపల్లి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపాలిటీ కేంద్రంలోని కంకరబోడ్ చర్చిలో నాయకులతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ప్రభుత్వ



ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ ఆశయాలను తూచాతప్పకుండా చంద్రబాబునాయుడు పాటించి నెరవేర్చాడన్నారు. భారత దేశ ప్రధానిగా రెండుసార్లు అవకాశం వచ్చినా నా తెలుగు ప్రజలే నాకు ముఖ్యం అని అవకాశాన్ని తిరస్కరించాడని తెలిపారు. నా తెలుగు తమ్ముళ్లకు, అన్నలకు, అక్కలకు, చెల్లెలకు సేవ చేసే అదృష్టంగా భావించి ఇక్కడే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. మహోన్నత వ్యక్తి చంద్రబాబునాయుడు అని, రాజకీయ ఉద్దండుడని, రాజకీయ చతురత కలిగిన గొప్ప నాయకుడని, దేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నెంబర్ వన్‌గా పెరుగావించాడని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విసిగిపోయి ఉన్నారని ఆయనను గద్దె దింపి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక ప్రార్ధనలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ భూక్య సునిత, ఎంపిటిసి కొండపల్లి రాంచంద్రమ్మ, జిల్లానాయకులు ప్రేమ్‌చంద్ వ్యాస్, బొమ్మ వెంకటేశ్వర్లు, వెంకటేష్‌నాయక్, కారింగుల శ్రీనివాస్, ఎల్లయ్య, బీమానాయక్, వీరస్వామి, కోటేశ్వర్‌రావు, రంజిత్, ఎండి. ఇమామ్, ఎల్లయ్య, శ్రీహరి, లింగయ్య, ఉపేందర్, నవీన్, దామోదర్ పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి



*మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్20, ప్రభాతవార్త*

ఐకెపి, వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మురళీనాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్‌చంద్‌రెడ్డిలు ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 17 నుండి ఐకెపి వివోఏలు చేస్తున్న నిరవదిక సమ్మెకు గురువారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ.. కాగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ప్రజలందరికి న్యాయం జరిగిందన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఎలాంటి ఉద్యోగాలు నియామకం చేయలేదని ఎద్దేవా చేశారు. కనీసం కాంట్రాక్ట్ ఉద్యోగస్థులకు ప్రతి నెలా జీతం కూడా ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. అదేక్రమంలో ఐకెపి, వివోఏలను వెంటనే సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఐడి కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి సాధారణభీమా, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించి వారిని ఆదుకోవాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని రకాల వర్గాలకు మేలుజరిగే కార్యక్రమాన్ని తీసుకుంటామని హామి ఇచ్చారు. అంతేగాకుండా ఐకెపి, వివోఏలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తామని అన్నారు. ఐకెపి, వివోఏలతో వెట్టిచాకిరి చేయించుకొని చాలిచాలని జీతాలు ఇస్తూ వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో ఆరునెలలు మాత్రమే ఈ ప్రభుత్వం ఉంటుందని, ఎన్నికలు వస్తున్నందున ఎలాంటి ప్రలోభాలకు లోనుకావొద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నుండి పూర్తి మద్దతు ఉంటుందని ఎవరు అధైర్యపడోద్దని అన్నారు. మీ దివెనలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, సుదర్శనచారి, వీరన్ననాయక్, నారాయణసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ రోజుకు చేరుకున్న విఓఏ నిరవధికసమ్మే

*గార్ల, ఏప్రిల్20 ప్రభాతవార్త:*

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువా రం నాల్గవ రోజుకు చేరుకుంది. సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతు నాల్గురోజులు గా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోవడం లేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి అమలుకు విఓఏల కృషి ఎంతగానో ఉందని, ఇప్పటికైరా ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

**పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం:** పోరాటాలతోనే సమస్యలు పరిష్కరించబడు తాయని తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాధి జంపాల విశ్వ, ఉద్యోగా సంఘాల నాయకులు మాళోత్ శివ, మోకాళ్ళ రాంచంద్రు అన్నారు. సమ్మెలో పాల్గొని మాట్లాడుతు కనీసవేతనాలకు నోచుకోక ఉద్యోగభద్రతలేక విఓఏలు అనేక సమస్యలతో ఏండ్లతరబడి జీవితాలను నెట్టుకోస్తున్నారన్నారు. నిర్లక్ష్యపుదొరణి విడనాడి వెంటనే సమస్యల పరిష్కానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయసంఘాల నాయకులు వీరు, ఐద్వనాయకురాలు అలవాల సత్యవతి, ఉమా తదితరులు సంఘీభావం తెలిపారు. ఏపిఎం సత్యనారాయణ, సిసిలు ధనలక్ష్మీ, లక్‌పతి, కోటేశ్వరీ, భాగ్యమ్మ,లు పరామర్శించారు.



ఈకార్యక్రమంలో నాయకులు కందులశోభ, మండల అధ్యక్ష, కార్యదర్శులు బోళ్ళ ఉమా, మోడెం వినోద, తాళ్ళూరి కల్పన, అనిత, సరిత, క్షజ, సునిత, లక్ష్మి, సరోజ, రజిని, స్వప్న, శారధ, జ్యోతి, వీరలక్ష్మి, మనోహార్, మంగ్యా, రమేష్, వెంకటేష్, సైదులు, రామ, అరుణ, తదితరులున్నారు.

## సేవాలాల్ ఆలయ నిర్మాణానికి 25వేలు ఆర్థికచేయూత

*గార్ల, ఏప్రిల్20 ప్రభాతవార్త:*

బంజారాల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ సంతుసేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మర్రిగూడెం గ్రామానికి చెందిన రైల్వే విశ్రాంత ఉద్యోగి భూక్య కస్నానాయక్ 25వేలు ఆర్థిక చే యూత నందించారు. మండల పరిధి రాంపురం పంచాయితీ కొత్తతండా గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న సంతులాల్ సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద గురువారం ఆయన ప్రత్యేక పూజు నిర్వహించి ఆలయపూజారి రాఠూర్ మహరాజ్‌కు భక్తుల సమక్షంలో 25వేలు అందించారు. ఈసందర్భంగా సంతుసేవాలాల్ మహరాజ్ ఆశయాల బాటలో నడవాలని సూచించారు. ఈకార్యక్రమంలో లాయర్ భూక్య హరినాయక్, ఆలయ నిర్మాణ కమిటి చైర్మన్ తునిగర్ విజయ్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, తదితరులున్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గుండెపోటుతో తహశీల్దారు మృతి

### -నివాళులు అర్పించిన కలెక్టర్ శశాంక



*మహబూబాబాద్, ఏప్రిల్20, ప్రభాతవార్త*

గుండెపోటుతో తహశీల్దారు మృతిచెందిన సంఘటన బుధవారం రాత్రి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. వివరాళ్లోకి వెళితే.. కేసముద్రం తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఫరీదుద్దీన్‌కు ఆకస్మికంగా గుండెపోటు రావడంతో వైద్యచికత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యచికత్సకోసం వైద్యులు పరీక్ష చేయగా అప్పటికే గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసముద్రం తహశీల్దారు అకస్మిక మృతిపట్ల జిల్లా కలెక్టర్ కె.శశాంక దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం ఉదయం ఫరీదుద్దీన్ స్వగ్రామమైన జులైవాడకు వెళ్లి మృతదేశానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. జిల్లా ఐడిఓసిలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అధికారులు, సిబ్బందితో కలసి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.

## పరీక్ష కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



*బయ్యారం, ఏప్రిల్20, ప్రభాతవార్త*

జిల్లాలో సంవత్సరిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం బయ్యారంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో పరీక్ష వ్రాస్తున్న తీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పదొవతరగతి పరీక్షలకు నాంది ఈ సంవత్సరిక పరీక్షలే అని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో పరీక్షలు వ్రాసి వందశాతం ఉత్తీర్ణత సాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, ఉపాధ్యాయబృందం గాయత్రి, రమణమ్మ, జ్యోతి, మంగయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## మొరం అక్రమ రవాణాను అరికట్టాలి



*మహబూబాబాద్, ఏప్రిల్20,*

మొరం అక్రమ రవాణా వలన ఇంటి నిర్మాణాలు, రోడ్ల నిర్మాణాలు ఆగిపోతున్నాయని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ అన్నారు. గురువారం మున్సిపల్ అధికారులు డిఈ ఉపేందర్, ఎఈ సురేష్, శానిటైజర్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొంతమంది కాంట్రాక్టర్‌ల వలన మొరం అక్రమ రవాణా అవుతుందని, మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో మొరం మాఫియా చెలరెగిపోతుందని ఆరోపించారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జిల్లాకేంద్రంలో జరుగుతున్న అక్రమ దందాపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# ఈ నెల 24న డబుల్‌బెడ్ ఇండ్లపై ఆందోళన : సిపిఐఎంఎల్ (ప్రజాపంథ)

నెల్లికుదురు, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)






రాష్ట్రప్రభుత్వ ఎన్నికల నేపద్యంలో ఇచ్చిన హామీలైన పేదలకు సొంత ఇంటి కళ డబుల్‌బెడ్‌రూం ఇస్తామని నేటి వరకు ఇవ్వకపోగా ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో ఇండ్లులేని పేదలతో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు సిపిఐఎంఎల్ (ప్రజాపంథ) నెల్లికుదురు, నర్సంపేట, చిన్నగూడూరు మండలాల సంయుక్త కార్యదర్శి ఇరుగు అనీల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు స్థానిక తహశీల్దార్‌కు ఇండ్లులేని నిరుపేదలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదలు ఇండ్లు లేక ప్లాస్టిక్ కవర్లు కట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. 9సంవత్సరాలుగా ప్రభుత్వం కనీసం ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లుకూడ ఇవ్వలేకపోవడం బాదాకరం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన పేద పక్షాన నిలవడి ఇండ్లులేని వారికి రూ.5లక్షలతో డబుల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మాణం చేసి పంపిణీ చేయాలన్నారు. కొత్త రేషన్‌కార్డుల మంజూరి,వితంతు,వృద్దాప్య,ఒంటరి మహిళల కొత్త పెన్షన్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటయ్య, ప్రశాంత్, మల్లయ్య,స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూరులో.........

తొర్రూరు రూరల్ : ఇల్లులేని నిరుపేదలకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలుచేయాలని సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ఇల్లులేని నిరుపేదలతో కలసి నిరసన వ్యక్తం చేసి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పాలిథిన్ కవర్లు కప్పుకొని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 9సంవత్సరాల రాష్ట్రప్రభుత్వ పాలనలో కంటితుడుపు చర్యగా అక్కడక్కడ ఇండ్లు నిర్మాణం చేసి అవి పేదలకు అప్పజెప్పకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. డబుల్‌బెడ్‌రూంలు ఎప్పుడు పూర్తిచేస్తారని ప్రశ్నించారు. రేషన్‌కార్డులు కావాలని లక్షల మంది ధరకాస్తులు చేసుకొని సంవత్సరాలు గడిచినా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని అన్నారు. అర్హులందరికి కొత్తపెన్షన్‌లు వెంటనే ఇవ్వాలన్నారు. స్పందించిన తహశీల్దారు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామి ఇచ్చారు. ఈ నెల 24న జిల్లాకేంద్రంలో జరిగే ఆందోళనలో ఇల్లులేని పేదలంతా పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత నవీన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యుత్‌షాక్‌తో కాడెద్దు మృతి

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)



విద్యాదాఘాతంతో కాడెద్దు మృతిచెందిన సంఘటన గురువారం మండల పరిదిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన దార దేవేందర్‌రావుకు మండలంలోని మడిపెల్లిశివారు వ్యవసాయ భూమి ఉంది. అట్టి వ్యవసాయ భూమిలో పశువులు మేత మేస్తుండగా ప్రమాధవశాత్తు ట్రాన్స్ ఫార్మర్ తీగకు కాడెద్దు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. కాడెద్దు విలువ సుమారు 50వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మండల పశువైద్యాధికారి తేజావత్ వెంకన్న సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు. విద్యుత్ అధికారులకు సమాచారం అందించి నష్టపరిహారం అందేలా చూస్తానని అన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)



డివిజన్‌కేంద్రంలోని వాసవిక్లబ్ ప్రతినిధులు వారి వివాహ దినోత్సవం సందర్భంగా గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు క్లబ్ జిల్లా ఇంచార్జ్ పొద్దుటూరి గౌరీశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజ్జాల పద్మ-సోమన్న దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా, మచ్చ ఉమారాని-సోమన్న దంపతులు, కూన పద్మావతి-విజయ్‌కుమార్ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. స్నేహనివాస్ ఆశ్రమంలో అనాధ పిల్లలకు టవల్స్, ఐస్‌క్రీమ్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. చిదిరాల ఉమాశ్రీనివాస్, చిదిర భాగ్యలక్ష్మిజగదీశ్వర్‌ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వజినేపల్లి అనిల్‌కుమార్, చిదర మహేష్, మచ్చ సోమయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీనివాస్, సత్యనారాయణ, రమాఉపేందర్, వెంకటరమణ, రాము, వేణు, రవి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో రొడెక్కిన మహిళలు

వీర్లపల్లి, (ప్రభాతవార్త):



వీర్లపల్లి మండలం గర్ణనపల్లిలో గురువారం మహిళలు ఖాళీ బిందెలతో రోడెక్కారు. తాగు నీరు సరిపడా రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. బోరు మోటార్‌లు ఎండిపోవడంతో చాల అవస్థలు పడుతు న్నామన్నారు. ఎన్నికల్లో నాయకులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. పంచాయతీ పరిధిలోని బోరు బావిని తండాకు చెందిన నాయకుడు వాడుకుంటున్నాడని ఆరోపించారు. అలాగే మిషన్ భగీరథ పైపులకు రంధ్రాలు చేస్తూ పొలాలు పారిస్తున్నారని వాపోయారు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని నీటి ఎద్దడిని నివారించాలని కోరారు.

## బిజెపి విధానాలను ఎండగట్టాలి

దంతాలపల్లి, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పోరేట్ మతతత్వ ఎజెండా దేశానికి ప్రమాధకరం అని బిజెపి విధానాలను ఎండగట్టాలని ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి సక్రు అన్నారు. గురువారం మండలంలోని రేఖ్యతండాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల పేదలకు ఎలాంటి ప్రయోజనం కలుగలేదన్నారు. ఉపాది అవకాశాలు మెరుగుపరుచలేదని, నిరుద్యోగం తీవ్రంగా ఉన్నా తగ్గించే చర్యలు చేపట్టలేదని విమర్శించారు. అనంతరం దంతాలపల్లి, నర్సింహులపేట నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షునిగా కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా సోమన్న, సభ్యులుగా అనిల్, యాకసాయిలు, సర్వన్, మల్లయ్య, శ్రీనులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న కానిస్టేబుల్ ఖాసీం

ముస్తాబాద్, (ప్రభాతవార్త) :




ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఖాసీం విధి నిర్వహణలో భాగంగా చాకచక్యంగా వ్యవహరించి, కరెంటు పోలు ఎక్కిన వ్యక్తికి రెండు చేతులు జోడించి వేడుకొని మరీ మానవత్వాన్ని ప్రదర్శించి పోలు ఎక్కిన వ్యక్తి మనసు ఏమార్చి ఎలాంటి దురదృష్టకర సంఘటన చోటుచేసుకోకుండా అతనిని కాపాడడంతో, ఆ సంఘటన చర్చనీయాంశంగా మారి ప్రజల్లో పోలీసుల పట్ల ఎంతో గౌరవాన్ని, నమ్మకాన్ని పెంపొందించింది. ఇది గమనించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కానిస్టేబుల్ ఖాసీంను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందించగా ముస్తాబాద్ ఎస్ఐ వెంకటేశ్వర్లుతో పాటు స్టేషన్ సిబ్బంది ఖాసీంకు అభినందనలు తెలిపారు.

## జిల్లా సంఘం అధ్యక్షులు యాదగిరి

నెల్లికుదురు, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)



రేషన్ డీలర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని,లేని పక్షంలో తెలంగాణ రేషన్‌డీలర్ల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ( టిఎస్‌ఆర్‌డిజేఏసి) పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు సిద్ధం అవుతున్నామని, ఈ నేపద్యంలో వరంగల్ నిర్వహించే సన్నాహాక సమావేశ ఛలో వరంగల్ కార్యక్రమానికి రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహబూబ్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కుంబం యాదగిరి పిలుపు నిచ్చారు. గురువారం నెల్లికుదురు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.....రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వ వచ్చి 9సంవత్సరాలైన పరిష్కారం కావడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో డీలర్లుగా తమవంతు బాధ్యతను నెరవేర్చామన్నారు. కరోన సమయంలో చావు వస్తుందని తెలిసినా బాధ్యతగా తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం తరుపున బియ్యం పంపిణీ చేశామన్నారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి కేసిఆర్ డీలర్లసమస్యలు పరిష్కారిస్తారని,మరో నెల వరకైనా రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు. అప్పటికూడ ప్రభుత్వం ఏలాంటి నిర్ణయం తీసుకోకపోతే జూన్...5నుండి నిరవధిక సమ్మెకు సిద్దం అవుతున్నట్లు రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులను ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో నిర్వహించే ఛలో వరంగల్ సభకు రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నర్సింహులపేట, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)



రైతుల సంక్షేమకోసం దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిఓ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.... వచ్చే వారం రోజుల్లో మండల కేంద్రంలో రెండు,ముంగిమడుగు, వంతడుపల, పెద్దనాగారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వరిధాన్యంతో పాటు మొక్కజొన్నలను కూడ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తారని తెలిపారు. రైతులు తొందరపడి దళారులకు విక్రయించొద్దని సూచించారు.

# గుండెపోటుతో తహసిల్దార్ మృతి

కేసముద్రం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఫరిదొద్దీన్ (52) బుధవారం రాత్రి గుండపోటుకు గురై మృతి చెందాడు. రంజాన్ మాసం సందర్భంగా స్థానిక లక్ష్మీసాయి గార్డెన్స్‌లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ఇంటికి వెళ్లిన తహసిల్దార్ ఒక్కసారిగా ఛాతిలో నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ అతని పరిస్థితి విశమంగా ఉండడంతో వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందిస్తుండగానే ఆయన తుదిశ్వాస విడిచారు. పవిత్ర రంజాన్ మాసంలో దైవ ప్రార్థనలు చేస్తూ బుధవారం రాత్రి ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్‌కు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా హాజరయ్యారు. ఈ ఇఫ్తార్ విందులో తహసిల్దార్ స్వయంగా తన సేవలందించారు. అందరితో సంతోషంగా కలిసిమెలిసి మాట్లాడిన తహసిల్దార్ ఫరిదొద్దీన్ ఈ వేడుక ముగిసిన కొద్దిసేపటికే గుండెపోటుకు గురై మృతి చెందడం మండల వాసులను విశాదానికి గురిచేసింది. తహసిల్దార్ గుండెపోటుకు గురైన విశయం తెలుసు



కున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్ అదేరాత్రి హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించారు. మెరుగైన వైద్యం కోసం వైద్యులతో మాట్లాడారు. ఇదిలా ఉండగా గుండపోటుతో మృతి చెందిన తహసిల్దార్ మృతదేహాన్ని వరంగల్‌లోని ఆయన నివాసగృహానికి తరలించగా అక్కడికి వెళ్లిన జిల్లా కలెక్టర్ శశాంక. ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డిలతో పాటు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు తహసిల్దార్ పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

గూడూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో నిరుపేదలకు ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేసారు. ఈమేరకు గురువారం స్థానిక తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది స్వంత ఇళ్లు లేక దేరాల్లో నివసిస్తున్నారని, ఎన్నికల ముందు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మంజూరకు సంబంధించి ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చలేక పోతున్నారని, తొమ్మిదేళ్ల పాలనలో కంటితుడుపుగా అక్కడక్కడ డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి అవికూడా పేదలకు అప్పగించకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికల ఎత్తుగడలో భాగంగా స్వంత స్థలాలు ఉన్నవారికి రూ.3లక్షలు ఇస్తామన్న హామీలను ప్రకటనలకే



పరిమితం చేస్తున్నారని, నిర్దిష్ట విధివిధానాలు ప్రకటించడం లేదని, ఇది రాష్ట్ర ప్రభుత్వ అవకాశవాదానికి నిదర్శనమని అన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కొరకు రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కొత్తగా రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ల కొరకు పెట్టుకున్న ధరఖాస్తులను పరిశీలించి వెంటనే వాటిని మంజూరు చేయాలని అన్నారు. ఈ సమస్యల సాధన కొరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు పైండ్ల యాకయ్య, అడ్డూరి బ్రహ్మాచారి, కొమురుమల్లు పాల్గొన్నారు.

## సంస్థ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

వెటూర్‌నాగారం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



గిరిజన సహకార సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు విధిగా కృషి చేయాలని సేల్స్ అండ్ ఫీల్డ్ స్ట్ఫందితో గురువారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జీసీసీ డివిజనల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ఉత్పత్తుల కొనుగోలు, డిఆర్‌డిపోల అమ్మకాలు, పెట్రోల్ బంకుల అమ్మకాలపై గత సంవత్సరం చేసిన కొనుగోళ్లు మరియు అమ్మకాలపై సిబ్బందిని వివరణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఆర్ డిపోల సమయ పాలన, మొబైల్ యాప్‌ను ఉపయోగించడం, నిత్యవసర వస్తువుల అమ్మకాలు హాస్టళ్లకు సరఫరా మరియు బకాయిల రికవరీపై పలు సూచనలు చేశారు. మంగపేట మండలంలోని గంపోనిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంపై సమీక్ష నిర్వహించారు. 2023 – 2024 సంవత్సరానికై కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. గత సంవత్సరం ఎంఎఫ్‌పి కొనుగోళ్లు మరియు డిఆర్ఎస్ అమ్మకాలలో బ్రాంచ్ సిబ్బంది ముందంజలో ఉన్నారని ప్రస్తుత సంవత్సరం అన్ని విభాగాలలో ఇంకా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దేవు, అకౌంటెంట్ సమ్మయ్య, గోడౌన్ ఇంచార్జిలు సాంబయ్య, వెంకటేశ్వర్లు, సారయ్య మరియు పెట్రోల్ బంక్ సేల్స్ సిబ్బంది, ఇంచార్జిలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్ చెక్కు పంపిణీ

ములుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : ములుగు మండలం మాధవరావుపల్లి గ్రామానికి చెందిన దూడబోయిన చిన్న లక్ష్మీ అనారోగ్యంతో ఆసుపత్రి పాలుకాగా సిఎం సహాయ నిధి నుండి రూ. 1 లక్షా 25 వేలు చెక్కును మంజూరు చేయించి జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ గురువారం జడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, జడ్పీటీసీ భవాని, ఎంపీపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తుల భద్రాద్రి పాదయాత్ర

గూడూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



గూడూరు హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో పలువురు హనుమాన్ దీక్షా స్వాములు ఈనెల 17న గూడూరు నుండి ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం వరకు పాదయాత్రన వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. పాదయాత్ర ప్రారంభించిన నాల్గవ రోజు గురువారం భద్రాచలం చేరుకొని అక్కడ ఆలయంలో కొలువుదీరి ఉన్న లక్ష్మణ సమేత శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం పాదయాత్ర ముగించుకొని తిరుగుప్రయాణమయ్యారు. పాదయాత్ర చేపట్టిన వారిలో గురుస్వామి బీరం శ్రీపాల్‌రెడ్డితో పాటు 17 మంది హనుమాన్ దీక్షా స్వాములు ఉన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

కేసముద్రం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇనుగుర్తి గురుకులం ప్రిన్సిపాల్ విజయలలిత తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరాలనికి గురుకులాల్లో ప్రవేశం కొరకు ఈనెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విటిజిసెట్ పేరుతో నిర్వహిస్తున్న ఈ ప్రవేశ పరీక్షల నిర్వహణకు ఇనుగుర్తి గురుకులంలో కూడా పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష రోజు ఉదయం 9 గంటలకే విద్యార్థులు కేంద్రానికి రావాలని, వారి వెంట రెండు మాస్కులు, శానిటైజర్, వాటర్‌బాటిల్ తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థి యొక్క హాల్‌టికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్లు, బ్లాక్ పాయింట్ పెన్నులు తీసుకొని రావాలన్నారు. ప్రతి ఒక్కరు మాస్కు ధరించి భౌతికదూరం పాటించాలన్నారు. హాల్‌టికెట్ వెనుకవైపున ఇనుగుర్తి పరీక్షా కేంద్రం కేటాయించినట్లు ఉన్న విద్యార్థులు మాత్రమే ఈ కేంద్రానికి రావాలని ప్రిన్సిపాల్ కోరారు.

## 24న జిల్లా కేంద్రంలో ప్రజాపంథా ఆందోళన



గంగారం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిరసనగా ఈనెల 24న సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ పార్టీ సంయుక్త మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ తెలిపారు. గంగారం మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అందాల్సిన పథకాలు పూర్తి స్థాయిలో అమలు పరచడంలో జాప్యం చేస్తున్నారని, మాటలు చెప్పడం కాకుండా తమ కార్యక్రమాలను చేతల్లో చూపించి ప్రజలకు మేలు చేయాలని అన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్‌బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని, కొత్తవారికి ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఈమేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసిల్ కార్యాలయంలో అందజేసారు. కార్యక్రమంలో కురుసం రంగయ్య, ఈక భిక్షం, జోగ రామయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## మిషన్‌వాత్సల్య ధరఖాస్తులకు చివరితేది పొడిగింపు

గూడూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మిషన్ వాత్సల్య పథకం కింద లబ్దిపొందడానికి అర్హులైన బాలబాలికలు తమ ధరఖాస్తులు సమర్పించే గడువును ప్రభుత్వం పెంచినట్లు గూడూరు ఐసిడిఎస్ సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ తెలిపారు. తొలుత ధరఖాస్తులను సమర్పించేందుకు ఈ నెల 30 చివరితేదీగా చెప్పినప్పటికీ దానిలో మార్పులు చేసారని తెలిపారు. అర్హులైన వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన ధృవీకరణ పత్రాలతో తమ సమీప అంగన్‌వాడీ కేంద్రాల్లో ధరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈనెల 30 చివరితేదీ కాదని తెలిపారు.

## గంగారంలో కొమురంభీం విగ్రహం ఏర్పాటు

### 23న తుడుందెబ్బ సన్నాహక సమావేశం

గంగారం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

గంగారం మండల కేంద్రంలో ఆదివాసీ వీరుడు కొమురంభీం, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు తుడుందెబ్బ కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఈనెల 23న అన్ని సంఘాలతో సన్నాహక సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించింది. ఈ సందర్భంగా మండలానికి చెందిన తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ గంగారం మండలం ఏర్పడి ఏడు సంవత్సరాలు పూర్తయిందని, మండలం పూర్తిగా ఆదివాసీ కుటుంబాలున్న ఏజెన్సీ ప్రాంతం కావడం వల్ల ఆదివాసీల ఆశాజ్యోతి, తొలి తెలంగాణ పోరాట యోధుడు, అమరజీవి కొమురంభీం నిలువెత్తు విగ్రహాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకోవాలనేది చిరకాలవాంఛ అయినప్పటికీ ఆదివాసీ సంఘాల మధ్య సమన్వయ లోపం కారణంగా ఆ పని పూర్తి చేసుకోలేకపోయామన్నారు. కొమురంభీం విగ్రహంతో పాటు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా గంగారంలో ఏర్పాటు చేయాలని నిశ్చయించుకోవడం జరిగిందని, అందుకొరకు ఈనెల 23న సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ఆదివాసీ ఉద్యోగులు, ఆదివాసీ సంఘాల నాయకులు, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు, పెసా కమిటీ సభ్యులు, గ్రామ దొర, పటేళ్లు, ఆదివాసీ యువజన సంఘాలు, ఆదివాసీ శ్రేయోభిలాషులు ఈ సన్నాహక సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్లీనరీ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి

**పాలకుర్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 25న పాలకుర్తిలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ప్లీనరీ కోసం సభాస్థలాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం పరిశీలించారు. పాలకుర్తిలోని బృందావన్ గార్డెన్స్ సమీపంలోని స్థలాన్ని మంత్రి దయాకర్‌రావు ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులతో కలిసి చూశారు. ఆరోజు వచ్చే పార్టీ శ్రేణులకు సరిపోయే విధంగా సీటింగన, సభా వేదిక తదితర అంశాలకు సరిపోయే విధంగా స్థలం ఉండాలని ఆయన అన్నారు. ఈ స్థలంతోపాటు అవసరమైతే మరోస్థలాన్ని కూడా పరిశీలించాలని నేతలకు మంత్రి సూచించారు.



## వేసవిలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

వేసవిలో ఎండదెబ్బకు గురికాకుండా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తీవ్రమైన ఎండవేడి వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని తెలిపారు. ఎండదెబ్బ లక్షణాలు శరీర ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, శరీరంలోని నీటిశాతం కోల్పోవడం, నాలుక ఎండిపోవడం లాంటి లక్షనాలు ఉన్నట్లయితే సన్‌స్ట్రోక్ గురైనట్లు గ్రహించాలని ప్రజలకు ఆయన తెలిపారు. ఇలాంటి సమయంలో వడదెబ్బ తగిలిన వారిని ముందుగా నీడలోకి తీసుకవెల్లడం, వ్యక్తి యొక్క పాదాలను ఎత్తులో పెట్టే విధంగా చూడాలని,అలాగే చల్లటి నీరు తాగించడం, చల్లని నీటిలో ముంచిన గుడ్డతో శరీరమంతా తుడువడంతోపాటు మెడపై చాతిపై ఐస్‌ప్యాక్స్‌తో అమర్చడం చేసి ఫ్యాన్ గాలి తగిలే విధంగా వ్యక్తిని ఉంచడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా ఎండదెబ్బనుంచి రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రజలు ఎండదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు ఈవిధంగా ఉండాలని సూచించారు. శీతలపానీయాలు ఎక్కువగా సేవించాలని, తరుచుగా మంచినీళ్లు ఎక్కువగా తాగాలని, అలాగే కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రావాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బయటకు వెళ్లే సమయంలో ఖాదీ వస్త్రములను ధరించుట శ్రేయస్కరమని, ఎండలో సాధ్యమైనంత వరకు వెళ్లరాదని, తప్పనిసరిగా



వెళ్లాల్సి వస్తే గొడుగులు, తలపాగ, టోపీలు ధరించుట మంచిదని ఆయన తఎలిపారు. రాత్రివేళల్లో ఇంటి కిటికీలను తెరిచి ఉంచుటవలన గాలిరావడం ఉత్తమం, ఇలాంటి జాగ్రత్తలను ముందస్తుగా పాటించి సన్‌స్ట్రోక్ బారిన ప్రజలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు.

## సమాజంలో గొప్పదైనది ఉపాధ్యాయ వృత్తి

### డీఈవో కె.రాము



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

సమాజంలో గొప్పదైనది ఉపాధ్యాయ వృత్తి అని జనగామ జిల్లా విద్యాధికారి కె.రాము అన్నారు. గురువారం మండలంలోని నమిలిగొండ గ్రామశివారున గల కస్తూర్బాగాంధీ బాలికల కళాశాలను డీఈవో సందర్శించారు. ఇందులో భాగంగా స్పెషల్ ఆఫీసర్ రేణుక అధ్యక్షతన ఉపాధ్యాయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే విద్యా సంవత్సరానికి గాను ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా కళాశాలలో చదివే పేద, నిరుపేద తల్లిదండ్రులు లేని విద్యార్థులకు అక్కున చేర్చుకుని వారికి క్రమశిక్షణ కలిగిన విద్యాబుద్ధులు నేర్పాలని తెలిపారు. తద్వారా ఆ విద్యార్థులను సమాజంలో గొప్ప స్థానంలో ఉంచుతుందని, అదే ఉపాధ్యాయులకు మంచి గుర్తింపును తెస్తుందన్నారు. కళాశాలలో ఎటువంటి సమస్యలున్నా తనను సంప్రదించాలన్నారు. జిల్లాలో ఈ కళాశాల అన్ని విధాలుగా ముందుండేలా కృషిచేయాలని బోధన సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో డీసీఈబి అండ్ సెక్రటరీ చంద్రభాను, అసిస్టెట్ సెక్రటరీ రామరాజు, నోడల్ ఆపీసర్ అజామోహినుద్దీన్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య



**ములుగు జిల్లా ప్రభాతవార్త:**

గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని తయ్యబా మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య, గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు జిల్లా కలెక్టర్ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ఆశీస్సులతో అందరూ బాగుండాలని ప్రార్థించారు. రంజాన్ మాసం ఉపవాసాలు చాలా నిష్టతో పవిత్రంగా చేస్తారని, రంజాన్ పండుగ నాకెంతో ఇష్టమైన చాలా గొప్ప పండుగని జిల్లా కలెక్టర్ అన్నారు. నా చిన్నతనంలో నాకు ముస్లిం స్నేహితులు ఉండేవారు. ఒక మిత్రుడు వారి ఇంటిలో రంజాన్ వేళ ఆహ్వానించేవాడని హాలీం నాకు ఎంతో ఇష్టమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రంజాన్ పండుగ చాలా గొప్ప పండుగని, పండుగ రోజు ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి ముస్లిం మత గురువులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, మత గురువులు మౌలానా సరఫరాజ్ ఆలం, కమిటీ మెంబర్లు సయ్యద్ మాశుఖ్, సాదిక్, నిజాముద్దీన్, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి

### ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**నర్సంపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలో కోటి రూపాయల నిధులతో ముస్లింల కోసం కమ్యూనిటి భవన(షాదిఖానా) నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటిగా ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేడు నర్సంపేట పట్టణంలో షాదిఖానా నిర్మాణం పనులకు మీ అందరితో కలిసి శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. వచ్చే సంవత్సరం రంజాన్ ఇఫ్తార్ విందును ఈ షాదీఖానాలోనే ఘనంగా జరుపుకోవాలని ఆశీస్తున్నామన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరు సు:ఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ అల్లా భగవంతుని ఆశీస్సులు తెలంగాణకు మెండుగా ఉండాలని కోరుతున్నామన్నారు. అనంతరం నర్సంపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ముస్లిం మైనార్టీ సోదరుల కోసం ఇస్తున్న ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు కమిటీ



సభ్యులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు క్లస్టర్ బాధ్యులు, ముస్లిం మత పెద్దలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన సింగరేణి జీఎం



**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్20, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంధాలయం, ఇంటిలిజెన్స్ విభాగం నిర్మాణ పనులను గురువారం సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రంధాలయం కోసం పైలట్ కాలనీలోని ఆరు క్వార్టర్స్‌ను ఆలాట్ మెంట్ చేసి అనుకూలంగా మార్పులు చేయటం జరుగుతున్నది. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబందిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, డీజీఎం సివిల్ సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం, సివిల్ ఇంజనీర్లు బాలరాజు, వేణు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదిన ఉపవాసాలు చాలా పవిత్రమైనవి

### మత సామరస్యానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్



**వెంకటాపూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**

రంజాన్ పర్వదిన ఉపవాసాలు చాలా పవిత్రమైనవని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా వెంకటాపూర్, పాలంపేట గ్రామాలలోని మజీదుల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి గురువారం ఇఫ్తార్ విందు ఏరా ్పటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన ముందస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ఆశీస్సులతో అందరూ బాగుండాలని కలెక్టర్ తెలిపారు. రంజాన్ పర్వదినం అంటే నాకెంతో ఇష్టమని, ముస్లిం సోదరులకు ఎంతో గొప్ప పండుగని ఆయన పేర్కొన్నారు. నాకు చిన్న తనంలో ముస్లిం స్నేహితులు ఉండేవారని, ఒక మిత్రుడు వారి ఇంట్లో రంజాన్ పండుగ వేళ ఆహ్వానించే వాడినని, హాలీం నాకు ఎంతో ఇష్టమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రంజాన్ పండుగ రోజు ప్రభుత్వం తరపున అన్ని విధాల ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను ముస్లిం మత గురువులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, సర్పంచ్ మేడబోయిన అశోక్, మత గురువులు మౌలానా సర్ఫరాజ్ ఆలం, కమిటీ సభ్యులు సయ్యద్ మాశుఖ్, సాదిక్, నిజాముద్దీన్, మండల్ కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు కూరేళ్ల రామాచారి, టిఎస్‌మిస్సా రాష్ట్ర కార్యదర్శి ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.